

# ఇమ్రాన్‌ఖాన్‌ను జైల్లోనే చంపేశారా?

- ఇమ్రాన్‌ఖాన్‌ను జైల్లోనే చంపేశారా?
- పాకిస్తాన్‌లో ఆందోళనలు.. ఉద్రిక్తత
- బలూచిస్థాన్ విదేశాంగశాఖ పోస్ట్
- అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయని పాక్

**మహా :** పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ కు ఏమైంది? ఆయన బతికి ఉన్నారా? ఇమ్రాన్‌ఖాన్‌ను జైల్లోనే హత్య చేశారని బలూచిస్థాన్ విదేశంగ శాఖ ఆరోపించిన నేపథ్యంలో పాకిస్తాన్‌లో ఇది ఆందోళన రేకెత్తిస్తోంది. పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునిర్ బృందం ఇమ్రాన్‌ఖానను హత్య చేశారనేది ప్రధాన ఆరోపణ. రావల్పిండిలోని అడియాలా జైల్లో ఉన్న ఇమ్రాన్‌ను, అక్కడే చంపేశారనే వార్త ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పీటీఐ పార్టీ పెట్టి పాక్‌కు ప్రధానిగా సేవలందించిన ఇమ్రాన్.. అవినీతి కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్నాడు. అయితే గత కొంతకాలం వరకూ పాకిస్తాన్‌లో జరిగే పరిణామాలపై ఇమ్రాన్ ఖాన్ ఏదొక సందర్భంలో మాట్లాడుతూ ఉండేవాడు. కానీ ఇటీవల కాలంలో ఇమ్రాన్ ఖాన్ మాట ఎక్కడా వినబడటం లేదు. ఇప్పుడు ఇది కూడా ఇమ్రాన్ హత్య చేశారనే వార్తలకు ఊతమిస్తోంది.

మిగతా 2లో

ANN తెలుగు

Follow: @mahaadaily

27-11-2025

మహా పత్రిక

గురువారం, హైదరాబాద్ | సంపుటి- 22 సంచిక- 339 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



# ఏరోస్పేస్ అడ్డా!

## రూ. 1300 కోట్ల సాఫ్రన్ కేంద్రం ప్రారంభం

- దేశానికే నెం.1 సర్వీస్ హబ్‌గా తెలంగాణ
- సాఫ్రన్ రాకతో గ్లోబల్ ఏరోస్పేస్ మ్యాప్‌లో హైదరాబాద్: సీఎం రేవంత్
- హైదరాబాద్‌ను డిఫెన్స్ కారిడార్‌గా ప్రకటించాలని మోదీకి సీఎం విజ్ఞప్తి

**హైదరాబాద్, మహా:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని జీఎంఆర్ ఏరోపార్క్ (ఎస్ఈజెడ్)లో ఫ్రాన్స్‌కు చెందిన సాఫ్రన్ సంస్థ నెలకొల్పిన ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ఇండియా (ఎస్ఏఈఎస్ఐ) ఫెసిలిటీ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించిన ఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. ఈ సెంటర్ ఏర్పాటు తెలంగాణ ఏరోస్పేస్, రక్షణ రంగాల అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలుస్తుందని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ దేశంలోనే ప్రధాన ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్‌గా మారిందని చెబుతూ, బెంగళూరు - హైదరాబాద్‌ను డిఫెన్స్ మరియు ఏరోస్పేస్ కారిడార్‌గా ప్రకటించాలని ఆయన ప్రధానమంత్రిని కోరారు.

మిగతా 3లో




## సాంకేతిక నిపుణులు, ఇంజనీర్లకు ఉపాధి

సాఫ్రన్ దాదాపు రూ. 1,300 కోట్ల ప్రారంభ పెట్టుబడితో ఏర్పాటు చేసిన ఈ సెంటర్ ద్వారా వెయ్యి మందికిపైగా నైపుణ్యం కలిగిన సాంకేతిక నిపుణులు, ఇంజనీర్లకు ఉపాధి లభిస్తుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ ఫెసిలిటీ సెంటర్‌తో పాటు, భారత వైమానిక దళం, నావికాదళానికి ఉపయోగపడే ఎం88 మిలటరీ ఇంజిన్ల నిర్వహణ, మరమత్తులు, ఓవర్ హాల్ (ఎంఆర్ఓ) కేంద్రానికి శంకుస్థాపన చేయడం కూడా ఒక ముఖ్య పరిణామం. తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రగతిశీల పారిశ్రామిక విధానాలు, ముఖ్యంగా ఎస్ఎంఈ విధానం దేశంలోనే ఉత్తమమైన వాటిలో ఒకటిగా నిలిచిందని, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు మరియు ఏరోస్పేస్ పార్కుల కారణంగా పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని ఆయన వివరించారు.


## టాప్ న్యూస్



### ఢిల్లీ కాలుష్యంతో నేనూ ఇబ్బందిపడ్డా..

- గంటపాటు వాకింగ్‌కు వెళ్లడంతో శ్వాస సంబంధిత సమస్యలు
- సుప్రీంకోర్టు సీజేఐ జస్టిస్ సూర్యకాంత్

02




### నేటి నుంచి పంచాయతీ ఎన్నికల నామినేషన్లు

- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ దిశానిర్దేశం

02



### ఆన్‌లైన్ వేధింపులపై సమంత పోరాటం

- ఐక్యరాజ్యసమితితో కీలక భాగస్వామ్యం
- యూఎన్ విమెన్‌తో కలిసి సమంత ప్రచారం

08



# కర్నాటక సీఎంగా డీకే?

## నాయకత్వమార్పుపై జోరు చర్చ

- నవంబర్ 20తో రెండున్నరేళ్ళ అగ్రిమెంట్ ముగిసిందని ప్రచారం
- సీఎం పదవికి పట్టుబడుతున్న డీకే వర్గ ఎమ్మెల్యేలు
- గతంలో సోనియా, రాహుల్ హామీతో వెనక్కుతగ్గిన డీకే
- పార్టీ కోసం ఎన్నో త్యాగాలు చేసిన డీకే శివకుమార్
- డిసెంబర్ 1 లోపే నిర్ణయమన్న ప్రచారం.. రంగంలోకి రాహుల్
- శుక్రవారం సిద్ధూ, డీకేలతో హైకమాండ్ భేటీ

వివరాలు 3లో

(కంది.రామచంద్రారెడ్డి)

కర్నాటకం కీలకదశకు చేరింది. కర్నాటకలో ముఖ్యమంత్రి మార్పుకు సంబంధించి అంతర్గత ఒప్పదం అమలుచేయాలని డిప్యూటీసీఎం, కేపీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ వర్గీయులు పట్టుబడుతున్న వేళ కన్నడ రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. నవంబర్ 20తో అగ్రిమెంట్ ముగిసిందని, డీకేను సీఎంగా చేయాలని ఆయన వర్గ ఎమ్మెల్యేలు ఢిల్లీలో క్యాంపులు నిర్వహిస్తున్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి సీటు కోసం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ల మధ్య కొన్నాళ్లుగా టగ్‌ఆఫ్‌వార్ కొనసాగుతోంది. ప్రస్తుతం విదేశాల్లో ఉన్న రాహుల్ గాంధీ ఈ సమస్యను పరిష్కరించేందుకు స్వయంగా రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. 'వేచి ఉండండి. నేను మీకు కాల్ చేస్తా' అని డీకే శివకుమార్‌కు రాహుల్ ఓ మెసేజ్ పెట్టారు. దీనితో కర్ణాటక రాజకీయాలు మరింత రసవత్తరంగా మారాయి. ఈ నేపథ్యంలోనే డీకే శివకుమార్ మరోసారి ఢిల్లీకి వెళ్లేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీని కలిసేందుకు ఆయన ప్రయత్నాలు చేస్తున్నారని తెలుస్తోంది.

### డిసెంబరు 1లోపే సీఎం మార్పు

కర్ణాటకలో సీఎం మార్పుపై జరుగుతున్న ప్రచారానికి కాంగ్రెస్ అధిష్ఠానం త్వరలోనే చెక్ పెట్టనున్నట్లు తెలుస్తోంది. డిసెంబరు 1న పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యే నాటికి హైకమాండ్ నాయకత్వ మార్పుపై ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని పార్టీ సీనియర్ నాయకులు చెబుతున్నారు. దీనిపై చర్చించేందుకు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేలు భేటీ అయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు మార్చి నెల వరకు యథాస్థితిని కొనసాగించాలని, మంత్రివర్గ విస్తరణ కోసం సిద్ధరామయ్య వర్గం పట్టుపడుతోంది. అయితే, డీకే శివకుమార్ కు సీఎం పదవి కట్టబెట్టాల్సిందనని ఆయన మద్దతుదారులు ఒత్తిడి చేస్తున్నారు. మరి దీనిపై కాంగ్రెస్ అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

# చరిత్ర తిరగరాసేలా పెట్టుబడుల సదస్సు

## పీఎం మోదీ సహ కేంద్ర మంత్రులకు ఆహ్వానం

- గ్లోబల్ సమ్మిట్‌లో వేల కోట్ల పెట్టుబడి ఒప్పందాలే లక్ష్యం
- మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, వైద్య రంగాలకు ప్రత్యేక స్టాల్స్ డిజైన్లు
- గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ, ఏర్పాట్లపై ముఖ్యమంత్రి రేవంత్ సమీక్ష



**హైదరాబాద్, మహా:** డిసెంబర్ 8, 9 తేదీల్లో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు కేంద్ర మంత్రులను ఆహ్వానించాలని ముఖ్యమంత్రి రేవంత్ సూచించారు. గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ, ఏర్పాట్లపై ముఖ్యమంత్రి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులు, సలహాదారులు, ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఈ సమ్మిట్‌కు దేశ, విదేశాలకు చెందిన వ్యాపారవేత్తలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను ఆహ్వానించేందుకు ముందుగానే జాబితాను సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు.

మిగతా 3లో

# సర్వీస్ గన్‌ను తాకట్టు పెట్టిన ఎస్సై

## అదుపులోకి తీసుకున్న టాస్క్‌ఫోర్స్



**హైదరాబాద్, మహా :** బెట్టింగ్ యాప్ లకు బానిసగా మారిన ఒక సబ్ ఇన్ స్పెక్టర్ తన సర్వీస్ రివాల్వర్ ను అమ్మేసి ఉన్నతాధికారులను బోల్తా కొట్టించి తప్పుచుకునేందుకు ప్రయత్నించి కటకటాల పాలయ్యాడు. పోలీసు శాఖలో తీవ్ర సంచలనం రేకెత్తిస్తున్న ఈ సంఘటన అంబర్ పేట పోలీసు స్టేషన్ లో జరిగింది. అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ ఎస్సైగా పని చేస్తున్న భానుప్రకాష్ వ్యవహారం ప్రస్తుతం హాట్ టాఫిక్‌గా మారింది. ఎస్సై చేసిన అక్రమాలు పోలీసు శాఖ ప్రతిష్టను తీవ్రంగా దిగజార్చే విధంగా తయారైంది. క్రైమ్ కేసులను ఛేదించాల్సిన ఎస్సై.. తాను దర్యాప్తు చేసిన కేసుల్లో స్వాధీనం చేసుకున్న సొత్తును కాజేయడమే కాకుండా.. ప్రభుత్వం కేటాయించిన 9 ఎంఎం రివాల్వర్‌ను సైతం అమ్మేసుకున్నాడనే ప్రచారం పోలీసు వర్గాల్లో కలకలం సృష్టిస్తోంది. ఎస్సైకి కేటాయించిన కీలకమైన సర్వీస్ పిస్టల్ కనిపించకుండా పోవడంపై పోలీసు ఉన్నతాధికారులు విషయాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకున్నారు. ప్రస్తుతం భానుప్రకాశ్‌ను అదుపులోకి తీసుకుని టాస్క్‌ఫోర్స్ పోలీసులు విచారణ చేపట్టారు.

మిగతా 2లో

# కేసీఆర్ పోరాట స్ఫూర్తితో కదం తొక్కుదాం


## బీసీలకు రిజర్వేషన్లు తగ్గించిన కాంగ్రెస్‌పై పోరాటం తప్పదు

- దీక్షా దివస్ స్ఫూర్తితో కాకతీయ కళాతోరణం నుంచే పోరాటానికి శ్రీకారం
- సమావేశంలో మాజీ మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు



**వరంగల్, మహా:** తడిగుడ్డతో గొంతు కోసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలు బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. వరంగల్, హన్మకొండ జిల్లాల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. నవంబర్ 29 దీక్షా దివస్ కార్యక్రమంపై సన్నాహక సమావేశం జరగ్గా.. కేటీఆర్ హాజరై బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ దిశా నిర్దేశం చేశారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు

మిగతా 2లో



# సర్వీస్ గన్‌ను తాకట్టు పెట్టిన ఎస్సై

## అదుపులోకి తీసుకున్న టాస్క్‌ఫోర్స్

(మొదటిపేజీ తరువాయి)

ఈ రివాల్వర్‌ను రాయలసీమలోని ఏదైనా ముఠాలకు లేదా ఇతర నేరగాళ్లకు విక్రయించాడా? లేక తాకట్టు పెట్టాడా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. 2020 బ్యాచ్‌కు చెందిన భానుప్రకాష్ అంబర్‌పేట్ పీఎస్‌లో క్రైమ్ ఎస్సైగా పనిచేస్తూ ఇటీవల ఒక ఫిర్యాదులో 4 తులాల బంగారం చోరీ కేసు దర్యాప్తు చేపట్టాడు. ఈ కేసులో బంగారాన్ని రికవరీ చేసినప్పటికీ బాధితులకు ఆ సొత్తును అప్పగించలేదు. బదులుగా వారికి త్వరలో బంగారం ఇస్తానని నమ్మబలికి లోక్ అదాలత్‌లో కేసును క్లోజ్ చేయించాడు. కేసు క్లోజ్ అయిన తర్వాత కూడా బంగారం ఇవ్వకుండా దానిని తాకట్టు పెట్టి డబ్బులు స్వంతానికి వాడుకున్నాడు. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో వెంటనే అతనిపై కేసు నమోదు చేసి సస్పెండ్ చేశారు. భానుప్రకాష్ తన విధులను సరిగా నిర్వర్తించలేదని.. తరచుగా సెలవులు పెడుతూ గ్రూప్ 1, గ్రూప్ 2 పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నానని తోటి ఉద్యోగులకు చెప్పేవాడని విచారణలో తేలింది. ఈ సమయంలోనే అతడు బెట్టింగ్ వ్యసనంలో పడిపోయి దాదాపు రూ.70 లక్షల నుంచి రూ.80 లక్షల వరకు పోగొట్టుకున్నట్లు తెలుస్తోంది. ఈ అప్పులు తీర్చడానికి డబ్బు అవసరమవ్వడంతోనే భానుప్రకాష్ క్రిమినల్ చర్యలకు పాల్పడ్డాడని రికవరీ చేసిన సొత్తును కాజేశాడని సమాచారం. సస్పెండ్ అయిన తర్వాత భానుప్రకాష్ ఇటీవల అంబర్‌పేట్ పీఎస్‌కు వచ్చి తనకు ఆంధ్రప్రదేశ్‌లో గ్రూప్2 ఉద్యోగం వచ్చిందని ఇక్కడి నుంచి వెళ్లిపోతున్నానని తోటి సిబ్బందికి చెప్పాడు. స్టేషన్‌లో తన వస్తువులు తీసుకోవడానికి వచ్చినట్లు నమ్మించాడు. అనంతరం స్టేషన్ ఇన్‌స్పెక్టర్ వద్దకు వెళ్లి తన డ్రాలో పెట్టిన 9 ఎంఎం పిస్టల్ కనిపించడం లేదని, సీసీటీవీ కెమెరాలు చూడాలని కోరాడు. ఉన్నతాధికారుల సమక్షంలో డ్రాను పరిశీలించగా బుల్లెట్లు మాత్రమే దొరికాయి, కానీ పిస్టల్ కనిపించలేదు. ఈ సంఘటనతో పిస్టల్ మిస్సింగ్ మిస్టరీ వెలుగులోకి వచ్చింది. సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించగా భానుప్రకాష్ రికవరీ చేసిన 4 తులాల బంగారాన్ని డ్రాలో పెట్టి ఆ తర్వాత వాటిని తీసుకెళ్లిన దృశ్యాలు లభ్యమయ్యాయి. అయితే గన్ గురించి మాత్రం తనకు తెలియదని, డ్రాలోనే పెట్టానని భానుప్రకాష్ విచారణలో చెబుతున్నట్లు సమాచారం. అధికారులు అధికారికంగా దీనిని ధ్రువీకరించాల్సి ఉంది. స్వంత శాఖలోనే పని చేస్తున్న ఎస్సై నిర్వాకం బయటకు వస్తే పోలీసు శాఖ పరువు పోతుందన్న ఉద్దేశ్యంతో అధికారులు ఈ వ్యవహారాన్ని గోప్యంగా ఉంచుతున్నట్లు సమాచారం.

**బెట్టింగ్ వ్యసనం... అప్పులు పెరగడంతో అడ్డదారులు**

విచారణలో బయటపడిన వివరాల ప్రకారం, ఎస్సై భాను ప్రకాశ్ ఇటీవలి కాలంలో ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌కు బానిసయ్యాడు. పెద్ద మొత్తంలో డబ్బులు పోగొట్టుకుని, భారీ అప్పుల పాలయ్యాడని అధికారులు గుర్తించారు. ఈ పరిస్థితుల్లో అప్పులు తీర్చేందుకు అధికారిక విధుల్లో స్వాధీనం చేసిన ఆస్తులపై కన్నేశాడు. తాజా కేసులో రికవరీగా స్వాధీనం చేసుకున్న 5 తులాల బంగారాన్ని భాను ప్రకాశ్ తన వ్యక్తిగత ఖర్చులకు వాడుకున్నాడని దర్యాప్తులో తేలింది. బంగారం మిస్సింగ్ కావడంతో ఉన్నతాధికారులు అనుమానం వ్యక్తం చేసి విచారణను వేగవంతం చేశారు.

**సర్వీస్ గన్ కూడా కనిపించకపోవడంతో అసలు కథ వెలుగులోకి**

ఎస్సై వద్ద ఉండాల్సిన సర్వీస్ తుపాకీ కనిపించకపోవడం అధికారులు గమనించారు. వివరణ అడిగినప్పటికీ భాను ప్రకాశ్ సంతృప్తికర సమాధానం ఇవ్వలేకపోయాడు. దీంతో లోతుగా చర్చించి పరిశీలించగా, సర్వీస్ గన్‌ను కూడా ఒక బ్రోకర్ వద్ద తాకట్టు పెట్టినట్లు అనుమానాలు బలపడ్డాయి. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్న ఉన్నతాధికారులు వెంటనే టాస్క్‌ఫోర్స్‌ను రంగంలోకి దింపారు. తాజా సమాచారం ప్రకారం, భాను ప్రకాశ్‌ను అదుపులోకి తీసుకుని విచారణ కొనసాగిస్తున్నారు. బంగారం, సర్వీస్ వెపన్ ఎక్కడ తాకట్టు పెట్టారో, ఇంకెవరెవరైనా ఇందులో పాలుపంచుకున్నారా అన్న అంశాలపై దర్యాప్తు జరుగుతోంది.

**పోలీస్ శాఖలో కలకలం**

బాధ్యతాయుతమైన పదవిలో ఉండే అధికారే ఇలాంటి దుర్వినియోగాలకు పాల్పడడం పోలీస్ శాఖలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. శాఖ ప్రతిష్ఠను దెబ్బ తీసే ఈ ఘటనపై ఉన్నతాధికారులు అత్యంత కఠిన చర్యలకు సిద్ధమయ్యారు.



# కేసీఆర్ పోరాట స్ఫూర్తితో కదం తొక్కుదాం

## బీసీలకు రిజర్వేషన్లు తగ్గించిన కాంగ్రెస్‌పై పోరాటం తప్పదు

- దీక్షా దివస్ స్ఫూర్తితో కాకతీయ కళాతోరణం నుంచే పోరాటానికి శ్రీకారం
- సమావేశంలో మాజీ మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

(మొదటిపేజీ తరువాయి)

అలర్పించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ వచ్చుడో..కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో తెలంగాణ సమాజాన్ని కదిలించిన రోజు నవంబర్ 29 అని.. ఆ రోజు కేసీఆర్‌ను ఖమ్మం జిల్లాకు తరలించిన రోజు నా మనసులో ఇంకా తిరుగుతూనే ఉందన్నారు. కేయూ దగ్గర విద్యార్థుల రాస్తారోకోలో తాను పాల్గొన్నానని గుర్తు చేసుకున్నారు కేటీఆర్. తమను వరంగల్ సెంట్రల్ జైలులో పెట్టారని.. 30గంటల తర్వాత నన్ను విడుదల చేస్తే ఖమ్మం వెళ్లానన్నారు. యుద్ధ భూమిని తలపించే విధంగా తెలంగాణ కదిలిందని.. శ్రీకాంతా చారి మరణంతో మలి దశ ఉద్యమం జరిగిందన్నారు. ఈ తరం పిల్లలకు దీక్షా దివస్ గురించి తెలియదని.. తెలంగాణను రాచి రంపాన పెడుతున్న అంశాలను గుర్తు చేసుకుని పోరాట స్ఫూర్తితో ముందుకు వెళ్దామని పిలుపునిచ్చారు. ప్రతి ఏటా 11 రోజుల పాటు వినయ్ భాస్కర్ కార్యక్రమాలు చేస్తారని.. ఏ దీక్షతో తెలంగాణ మలుపు తిరిగిందో ఆ దీక్షను గుర్తు చేసుకోవాలని.. నాయకుడు కేసీఆర్‌కు అండగా నిలువాలన్నారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం గురించి అర్థమయ్యిందని.. కేసీఆర్ మళ్లీ రావాలని కోరుకుంటున్నారన్నారు. చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుందని.. బాధపడేది లేదు.. భయపడేది అంత కన్నా లేదన్నారు.

**బీసీలను మోసం చేసిన రేవంత్ సర్కార్ ను ఏం చేయాలో..**

పరిపాలన చేతకాక అక్రమ కేసులు పెడుతున్నారని.. ఉద్యమంలో ఎలా ముందు ఉన్నారో.. ఇప్పుడు కూడా న్యాయవాదులు ముందు ఉంటున్నారన్నారని.. వాళ్లకు ధన్యవాదాలు చెప్పానన్నారు. కేసీఆర్ ఆలోచనకు అనుగుణంగా కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కును నిర్మించారని.. ఆజాంజాహి మిల్లు మూతపడి బతుకుదెరువు కోసం వెళ్లిన వారు తిరిగి వరంగల్‌కు రావాలని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌ని నిర్మించారన్న కేటీఆర్.. కంపెనీలు వచ్చి ఇక్కడి యువతకు ఉపాధి దొరుకుతుందన్నారు. బీసీ డిక్లరేషన్ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో ప్రకటించారని.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు విద్య, ఉద్యోగ, రాజకీయ అవకాశాలు కల్పిస్తాం అని బీసీ ఓట్లను దండుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్ విషయంలో ఐదు రకాలుగా మాట్లాడుతున్నారని.. 42 శాతం రిజర్వేషన్ల కోసం 160 కోట్లు ఖర్చుపెట్టారు.. బీహార్ లో రాహుల్ గాంధీ డబ్బా కొట్టారన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన 24 శాతాన్ని 17 శాతానికి తగ్గించారని.. బీసీలను మోసం చేసిన రేవంత్ సర్కార్ ను ఏం చేయాలో నిర్ణయించుకోవాలన్నారు. నర్మెట్ట మండలంలో 17 గ్రామాలు ఉంటే ఒక్కటే సీటు బీసీలకు కేటాయించారని.. కుల గణన చేసి బీసీల సంఖ్య తగ్గించారు .. రిజర్వేషన్లు తగ్గించారన్నారు. తడిగుడ్డతో గొంతు కోసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సీఎంను గల్లీ గల్లీలో ఉరికించామని.. కేసీఆర్ పోరాట స్ఫూర్తితో దీక్షా దివస్ స్ఫూర్తిగా కదం తొక్కుదామన్నారు. కాకతీయ కళాతోరణాన్ని తెలంగాణ రాజచిహ్నంలో తొలగిస్తున్న వరంగల్ నుంచే కాంగ్రెస్ సర్కార్‌పై పోరాటంతో కదం తొక్కుదామన్నారు. కేసీఆర్ 11 రోజులు అన్నహారాలు మాని తెలంగాణ ప్రజల కోసం చావు నోట్లో తలపెట్టి తెలంగాణ సాధించారని.. ఏ ఎలక్షన్ వచ్చినా కేసీఆర్ ఇచ్చిన పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుదామన్నారు. పెద్ద ఎత్తున దీక్షా దివస్ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

# నేటి నుంచి పంచాయతీ ఎన్నికల నామినేషన్లు

## రాష్ట్ర ఎన్నికల కమిషనర్ దిశానిర్దేశం

**హైదరాబాద్, మహా:** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారులకు దిశానిర్దేశం చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని ఆమె సూచించారు. కలెక్టర్లు, పోలీసు కమిషనర్లు, ఎస్పీలు, ఇతర జిల్లా ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని ఆమె అన్నారు. గురువారం నుంచి ప్రారంభమయ్యే నామినేషన్ల ప్రక్రియతో పాటు భద్రత, పోలింగ్ ఏర్పాట్లపై ఈ సందర్భంగా చర్చించారు.



# ఢిల్లీ కాలుష్యంతో నేనూ ఇబ్బందిపడ్డా..

- గంటపాటు వాకింగ్‌కు వెళ్లడంతో శ్వాస సంబంధిత సమస్యలు
- సుప్రీంకోర్టు సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్య

**ఢిల్లీ, మహా:** రాజధాని ఢిల్లీలో గాలి నాణ్యత బాగా క్షీణించడంపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం గంటపాటు వాకింగ్‌కు వెళ్లడంతో తనకు శ్వాస సంబంధిత సమస్యలు ఎదురైనట్లు పేర్కొన్నారు. సుప్రీంకోర్టు విచారణలను వర్చువల్ మోడ్‌కు మార్చడానికి బార్ అసోసియేషన్ అంగీకరిస్తే.. కోర్టు ఏకరీతి నియమాన్ని రూపొందించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గత రెండు వారాలుగా వాయు నాణ్యత సూచీ (ఏక్యూఐ)లు దారుణంగా పడిపోతుండడం.. తీవ్ర కాలుష్యం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తుండడంతో 60 ఏళ్లు పైబడిన న్యాయవాదులు వ్యక్తిగతంగా కోర్టుకు రావడానికి బదులుగా వర్చువల్ విధానంలో విచారణకు హాజరు కావడానికి అనుమతించాలని సీనియర్ న్యాయవాది రాకేష్ ద్వివేది విజ్ఞప్తి చేశారు. మరో సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సైతం రాకేష్ ద్వివేది వ్యాఖ్యలతో ఏకీభవించారు. 60 ఏళ్ల వయసులో తాము వాయు కాలుష్యంతో సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. దీంతో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ.. తాను కూడా ఇబ్బంది పడుతున్నానన్నారు. జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ అతుల్ ఎస్ చందూర్కర్‌లతో ధర్మాసనం రెండు వారాల క్రితమే ఢిల్లీ కాలుష్యంపై న్యాయవాదులను హెచ్చరించింది. పరిస్థితులు తీవ్రంగా ఉన్నప్పుడు న్యాయవాదులు స్వయంగా కోర్టుకు హాజరు కానవసరం లేదని.. వర్చువల్ హియరింగ్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని లాయర్లకు సూచించింది. ఈ విషయంపై ప్రధాన న్యాయమూర్తితో చర్చిస్తామని తెలిపింది. దేశ రాజధాని ఢిల్లీలో వాయు నాణ్యత సూచీ తీవ్రంగా పడిపోతుండడంతో పర్యావరణ శాఖ ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో విధులకు హాజరయ్యే సిబ్బందిలో 50శాతం మంది ఇంటి నుంచే పనిచేయాలని, మిగిలిన సగం మంది మాత్రమే కార్యాలయాలకు రావాలని ఆదేశించింది.

# ఇమ్రాన్‌ఖాన్‌ను జైల్లోనే చంపేశారా?

## పాకిస్థాన్ లో ఆందోళనలు.. ఉద్రిక్తత.. బలూచిస్థాన్ విదేశాంగశాఖ పోస్ట్ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయని పాక్


**మహా :** పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ కు ఏమైంది? ఆయన బతికి ఉన్నారా? ఇమ్రాన్‌ఖాన్‌ను జైల్లోనే హత్య చేశారని బలూచిస్థాన్ విదేశంగ శాఖ ఆరోపించిన నేపథ్యంలో పాకిస్తాన్‌లో ఇది ఆందోళన రేకెత్తిస్తోంది. పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునిర్ బృందం ఇమ్రాన్‌ఖానను హత్య చేశారనేది ప్రధాన ఆరోపణ. రావల్పిండిలోని అడియాలా జైల్లో ఉన్న ఇమ్రాన్‌ను, అక్కడే చంపేశారనే వార్త ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పీటీఐ పార్టీ పెట్టి పాక్‌కు ప్రధానిగా సేవలందించిన ఇమ్రాన్.. అవినీతి కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్నాడు. అయితే గత కొంతకాలం వరకూ పాకిస్తాన్‌లో జరిగే పరిణామాలపై ఇమ్రాన్ ఖాన్ ఏదొక సందర్భంలో మాట్లాడుతూ ఉండేవాడు. కానీ ఇటీవల కాలంలో ఇమ్రాన్ ఖాన్ మాట ఎక్కడా వినబడటం లేదు. ఇప్పుడు ఇది కూడా ఇమ్రాన్ హత్య చేశారనే వార్తలకు ఊతమిస్తోంది.

**జైలు వద్ద ఆందోళనలు**


'మా సోదరుడు బ్రతికి ఉన్నాడా.. లేక వార్తలు వ్యాపించిన విధంగానే చంపేశారా? అనేది తెలుసుకోవడానికి జైలుకు వచ్చాం. కానీ పోలీసులు మాకు అనుమతి ఇవ్వలేదు. మాతో చాలా దారుణంగా ప్రవర్తించారు. ఏం జరిగిందో మాకు తెలియడం లేదు' అని అంటున్నారు. మరొకవైపు ఇమ్రాన్ ఖాన్ పార్టీ శ్రేణులు కూడా కదం తొక్కాయి. ఇమ్రాన్ ఖాన్ ఆచూకీ తమకు తెలపాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టాయి. ఆన్‌లైన్ వస్తున్న ఫోటోలు, వీడియోలు చూస్తే తమకు ఆందోళనగా ఉందని పీటీఐ శ్రేణులు పేర్కొన్నాయి. కనీసం ఇమ్రాన్‌ఖాన్‌కు వీడియో కాల్‌లో అయినా చూపించాలని డిమాండ్ చేస్తున్నాయి. కుటుంబ సభ్యులు సైతం ఆయన్ని కలవడానికి అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు మంగళవారం రాత్రి పెద్ద ఎత్తున నిరసనలు కూడా చేపట్టినట్లు సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతోంది. వాటికి సంబంధించినవిగా చెబుతున్న ఫొటోలు, వీడియోలు కూడా వైరల్ అవుతున్నాయి. దీనంతటికీ కారణం ఇమ్రాన్ ఖాన్ జైల్లో మృతిచెందారనే వదంతులు బయటకు రావడమే కారణం. అయితే, వీటికి సంబంధించి ఇంతవరకు ఎటువంటి ధ్రువీకరణా వెలువడలేదు. ఇమ్రాన్ ఖాన్ 2023 ఆగస్టు నుంచి అడియాలా జైలులో ఉన్నారు. అయితే, ఆయన మృతి చెందినట్లు సోషల్ మీడియాలో ఒక్కసారిగా వదంతులు తెరపైకి వచ్చాయి. బలూచిస్థాన్ విదేశాంగ శాఖ తమ 'ఎక్స్' ఖాతాలో దీనికి సంబంధించిన పోస్ట్ చేసింది. పాక్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ అసీమ్ మునీర్, నిఘా విభాగం ఐఎస్ఐ కలిసి ఆయన్ని హతమార్చినట్లు వార్తలు వస్తున్నాయని రాసుకొచ్చింది. అలాగే పలు మీడియా సంస్థలు కూడా దీనికి సంబంధించి వార్తలను ప్రచురించినట్లు సామాజిక మాధ్యమాల్లో పలువురు పోస్ట్ చేశారు. మరోవైపు ఆయన అనారోగ్యంతోనూ మరణించి ఉండొచ్చనే ప్రచారాలూ ఊపందుకున్నాయి. కానీ, ఇప్పటి వరకు వీటిని ధ్రువీకరించేలా అధికారికంగా ఏ ఒక్క ఆధారమూ బయటకు రాలేదు. ఈ వార్తల నేపథ్యంలో ఇమ్రాన్ సోదరీమణులు మంగళవారం రాత్రి జైలు దగ్గరకు చేరుకున్నట్లు సమాచారం. వెంటనే తమ సోదరుణ్ని కలిసేందుకు అనుమతించాలని డిమాండ్ చేసినట్లు పలు మీడియా సంస్థలు పేర్కొన్నాయి. కానీ, పోలీసులు అందుకు అనుమతించలేదని తెలుస్తోంది. దీంతో ఇమ్రాన్ పార్టీ తెహ్రీక్ ఏ ఇన్సాఫ్ కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసనలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ ప్రమాణం

- నా కుటుంబంపై బీఆర్ఎస్ వ్యక్తిత్వ హననానికి పాల్పడింది
- రేవంత్ రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలే గెలిపించాయి
- జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్



**హైదరాబాద్, మహా :** జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధే తన ప్రధాన లక్ష్మని నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే నవీన్ యాదవ్ అన్నారు. ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలపెట్టుకుంటానని, ప్రత్యర్థులు సోషల్ మీడియాలో ఎంత దుష్ప్రచారం చేసినా తనకు అండగా నిలిచిన జూబ్లీహిల్స్ ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు. రాబోయే రోజుల్లో తన నియోజకవర్గం, పార్టీ అభివృద్ధి కోసం కోసం కృషి చేస్తానని చెప్పారు. ఎమ్మెల్యేగా అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఎదుట బుధవారం ప్రమాణ స్వీకారం చేసిన నవీన్ యాదవ్ అనంతరం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. భారత దేశ రాజ్యాంగ వజ్రోత్సవాల వేళ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. జూబ్లీహిల్స్ అభ్యర్థిగా అవకాశం కల్పించిన పార్టీ అధిష్టానాని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. నా గెలుపు కోసం కృషి చేసిన సీఎం, మంత్రులతో పాటు పార్టీ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు తన గెలుపుకు దోహదం చేశాయని చెప్పారు. మంత్రి పదవిపై ఎలాంటి ఆశలు లేవన్నారు. గడచిన 30 ఏళ్లుగా ప్రజా సేవలో ఉన్న తన కుటుంబంపై గత బీఆర్ఎస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించిందని నవీన్ యాదవ్ ఆరోపించారు. రాజకీయంగా నేను ఎదుగకుండా గతంలో ఎంఐఎం నుంచి టికెట్ రాకుండా బీఆర్ఎస్ కుట్రలు చేసిందని, చివరకు నాతోపాటు మా కుటుంబ సభ్యులు, బంధువులపై వ్యక్తిత్వ హననానికి సైతం పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. తనపై అక్రమంగా కేసులు పెట్టి నా జీవితమే నాశనం చేయాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తే భగవంతుడే రేవంత్ రెడ్డి రూపంలో వచ్చి తనకు అవకాశం కల్పించారని చెప్పారు. నాడు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరానని గుర్తు చేశారు. మా ప్రాంత ప్రజలకు అండగా ఉండటానికి నేను ఎమ్మెల్యే అవ్వాలి అనుకున్నానని అయితే మాగంటి గోపినాథ్ చనిపోవడంతో బైపోల్ వచ్చేదన్నారు. కేసు కోర్ట్ లో ఉన్నపుడే ఆయన కాలం చేశారని కేసు వెనక్కి తీసుకున్నామన్నారు. ఉప ఎన్నికల్లో తనకు సపోర్టు చేసిన ఎంఐఎం పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు.



# పంచాయతీ రిజర్వేషన్లపై హైకోర్టులో పిటిషన్

- బీసీలకు అన్యాయం జరిగిందని పిటిషన్ వేసిన పలు గ్రామాల వాసులు
- నేడు మరో సారి విచారణ

**హైదరాబాద్, మహా :** పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ల అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తప్పేలా కనిపించడం లేదు. పాత రిజర్వేషన్ల పద్దతి లోనే పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్లు చేపట్టింది. కాగా వీటిలో తమకు అన్యాయం జరిగిందంటూ కొందరు హైకోర్టును ఆశ్రయించారు. బీసీ జనాభా ఆధారంగా రిజర్వేషన్లు కేటాయించలేదని పిటిషనర్లు పేర్కొన్నారు. ఇప్పటికే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం చిక్కులు ఎదుర్కొంటోంది. అందువల్లే స్థానిక ఎన్నికలను విడతలుగా నిర్వహించాలని, ముందుగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ క్యాబినెట్ నిశ్చయించుకుంది. ఆ ప్రకారమే ముందడుగు వేస్తూ పాత పద్ధతిలోనే రిజర్వేషన్లను ఖరారు చేసింది. ఈ విషయంలో ఇప్పుడు పలువురు గ్రామస్తులు హైకోర్టులో పిటిషన్ వేయడంతో తెలంగాణ ప్రభుత్వానికి పంచాయతీ ఎన్నికల విషయంలో కూడా ఎదురుదెబ్బ తప్పదా అన్న చర్చ మొదలైంది. కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ తిమ్మనోనిపల్లిలో బీసీ జనాభా ఆధారంగా రిజర్వేషన్ల కేటాయింపు జరగలేదని పిటిషనర్లు పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీల కంటే బీసీ జనాభా అధికంగా ఉందని మరో పిటిషనర్ తెలిపారు. అదే విధంగా సంగారెడ్డి జిల్లాలోని పలు గ్రామాల్లో సరైన రిజర్వేషన్లు పాటించడం లేదని అంధోల్ మండలం రామసానిపల్లికి చెందిన మాజీ సర్పంచ్ ఆగమయ్య మరో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్లను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టీ మాధవిదేవి బుధవారం విచారించారు. ఇరు వర్గాల వాదనలు విన్న అనంతరం విచారణను గురువారానికి వాయిదా వేశారు. కాగా ఈ వాదనల్లో రిజర్వేషన్లను ఖరారు చేస్తూ ప్రభుత్వం జీవో నెం.46ను తీసుకొచ్చిందని పిటిషనర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 613 గ్రామ పంచాయతీలు ఉన్నాయని, వాటిలో బీసీలకు 117 సర్పంచ్ స్థానాలనే రిజర్వ్ చేశారని పిటిషనర్ ఆగమయ్య తరుపు న్యాయవాది న్యాయమూర్తికి వివరించారు. సంగారెడ్డి జిల్లాలో 19శాతం బీసీ రిజర్వేషన్లే అమలు చేశారని న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలోనే రిజర్వేషన్లపై సంగారెడ్డి కలెక్టర్ జారీ చేసిన గెజిట్‌ను రద్దు చేసి మళ్లీ రిజర్వేషన్లు కేటాయించేలా ఆదేశాలు ఇవ్వాలని న్యాయవాది కోరారు. రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 17శాతం రిజర్వేషన్లు వస్తున్నాయని, కానీ ప్రభుత్వం ఇచ్చిన జీఓ నెం.46కు కేటాయించిన రిజర్వేషన్లు విరుద్ధంగా ఉన్నాయని పిటిషనర్లు పేర్కొన్నారు.

# ఏసీబీ ప్రాసిక్యూషన్ ఫైళ్లకు సర్కారు మోక్షమెప్పుడు?

## ట్రాప్ కేసులు పెరిగినా పెరగని శిక్షలు.. ప్రభుత్వ అలసత్వంపై సర్వత్రా విమర్శలు

**హైదరాబాద్, మహా :** ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ చిన్న పనికి వెళ్లినా లంచం లేక పని కాని పరిస్థితి నెలకొంది. ఏసీబీ వందలాది మంది అవినీతి అధికారులను పట్టుకున్నా, వారికి శిక్ష పడక పోవడంతో అవినీతి మరింత పెరుగుతోంది. ప్రజల జీవితం కష్టమవుతున్నా, అక్రమార్కుల ప్రాసిక్యూషన్ ఫైళ్లపై ప్రభుత్వ మౌనం మాత్రం అలాగే కొనసాగుతూనే ఉంది.

### అయిదేళ్లలో 621 ఏసీబీ కేసులు

2020వ సంవత్సరం జనవరి నుంచి ఈ ఏడాది జులై వరకు గడచిన అయిదేళ్లలో 621 మంది అవినీతి అధికారులపై ఏసీబీ కేసులు నమోదు చేసింది. ఇందులో 495 మంది ప్రభుత్వ అధికారులు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా చిక్కగా, మరో 54 మంది అవినీతి అధికారుల ఆస్తులు సంపాదనకు మించి ఉన్నాయని ఏసీబీ అధికారుల దాడుల్లో తేలింది. దీంతో అక్రమ సొత్తును స్వాధీనం చేసుకొని వారిపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. తెలంగాణలో 2020 జనవరి 1వ తేదీ నుంచి ఈ ఏడాది జులై నెల వరకు ఏసీబీ ట్రాప్ కేసులు, సంపాదనకు మించిన ఆస్తుల కేసుల వివరాలను తెలంగాణ అవినీతి నిరోధక శాఖ ఇటీవల ఆర్టీఐకి తెలిపింది.

### ప్రతిపాదనల్లోనే పెండింగ్

గత ఐదు సంవత్సరాల్లో 621 అధికారులపై ఏసీబీ కేసులు నమోదు చేయడం వరకు బాగానే ఉన్నా అక్రమార్కులపై చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం తాత్సారం చేస్తుంది. ఏసీబీ తాజాగా నివేదిక ప్రకారం 621 కేసుల్లో 519 కేసులపై ఏసీబీ సమగ్ర విచారణ పూర్తి చేసి ప్రాసిక్యూషన్ కోసం అనుమతి కోరుతూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. ఈ ప్రతిపాదనలకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆమోదం రాకపోవడంతో కేసుల పురోగతి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుంది. అవినీతి అధికారులు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నా, వారి వద్ద సాక్ష్యాధారాలు ఉన్న రాష్ట్ర ప్రభుత్వ అనుమతి లేనిదే ఏసీబీ అక్రమార్కులపై కోర్టులో చార్జ్‌షీటు దాఖలు చేయలేదు. ఇక కోర్టులో కేసు విచారణ కొలిక్కి వచ్చే సరికి మూడు నుంచి ఐదు సంవత్సరాలు పట్టే అవకాశాలున్నాయి. అంటే ఒక అవినీతి అధికారిపై కేసు నమోదైనా తుది తీర్పు కోసం 10 సంవత్సరాల సమయం పడుతుంది. ఇంకా కొన్ని సందర్భాల్లో ఏసీబీ కేసుల్లో తీర్పు రావాలంటే 15 సంవత్సరాల వరకు సమయం పడుతుంది. అంతలో సదరు అధికారి రిటైర్ అయ్యే పరిస్థితి నెలకొంది.




### ఏసీబీ దాడులపై ప్రచారమే కానీ చర్యల్లేవు

తెలంగాణ అవినీతి నిరోధక శాఖ పెద్ద ఎత్తున అవినీతి అధికారులను పట్టుకొని కేసులు నమోదు చేస్తుంది. సగటున రోజుకు ఒకటి చొప్పున కొన్ని సందర్భాల్లో ఒక్కో రోజు ఇద్దరు లేక ముగ్గురు అధికారులను లంచం తీసుకుంటున్నప్పుడు పట్టుకుంటున్నారు. ప్రజలు ఏసీబీ దాడులను చూసి హర్షిస్తూ పాలనలో అవినీతి తగ్గుతుందని ఆశిస్తున్నారు. కానీ ఏసీబీ దాడులు చేసి అక్రమార్కులపై కేసులు పెడుతున్నా వారిపై చర్యలు తీసుకోవడం తీవ్ర జాప్యం జరుగుతుంది. దీంతో రోజు రోజుకు ప్రభుత్వ ఉద్యోగుల్లో అవినీతి పెరిగిపోతుంది. ఏ కార్యాలయానికి వెళ్ళినా డబ్బులు ఇవ్వనిదే పని కావడం లేదని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షులు యం పద్మనాభరెడ్డి చెప్పారు. అవినీతి పరులు కేసులు పెట్టినా సచివాలయంలో పైరవీలు చేసి వారిపై చర్యలు తీసుకోకుండా తప్పించుకుంటున్నారు. ఏసీబీ రిపోర్టులు సచివాలయంలో చెత్తబుట్ట దాఖలా అవుతున్నాయి. సచివాలయంలో ఉన్నతాధికారులు అ.ని.శా. రిపోర్టులపై పెద్దగా శ్రద్ధ పెట్టకపోవడంతో సెక్షన్ ఆఫీసర్లు అవినీతి అధికారుల కొమ్ము కాస్తున్నారని పద్మనాభరెడ్డి ఆరోపించారు.

### సీఎంకు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

రాష్ట్ర పాలనలో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతున్నందున సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం కూడ అపవాదు పాలవుతుందని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షులు యం పద్మనాభరెడ్డి ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డికి రాసిన లేఖలో పేర్కొన్నారు. అవినీతి అధికారులపై నమోదైన కేసులు సత్వరమే పరిష్కరించి సదరు అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ముఖ్యమంత్రిని కోరింది.

### సంవత్సరాల వారిగా ఏసీబీ కేసులు

**2020 - 84, 2021- 83, 2022 - 107,**
**2023 - 87, 2024 - 152, 2025 - 108**

అక్రమ సంపాదనలు, రెడ్‌హ్యాండెడ్ ట్రాప్‌లు, ఏసీబీ విచారణలు సాగుతున్నాయి. కానీ అక్రమార్కులకు శిక్షలు లేకపోవడం వల్ల ఈ వ్యవస్థ పక్కదారి పడుతుంది. తెలంగాణలో 621 కేసులు నమోదు చేసినా, అక్రమార్కులపై చర్యలు తీసుకునేది ఎప్పుడని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అవినీతి పరులకు ముకుతాడు వేయాలంటే పెండింగ్లో ఉన్న ప్రాసిక్యూషన్ కు వెంటనే ఏసీబీకి అమోదం తెలపాల్సిన అవసరం ఉంది. అవినీతి రహిత, పారదర్శక పాలనకు పెద్ద పీట వేయాలంటే ప్రభుత్వం అలసట వీడితే తప్ప సాధ్యం కాదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# ఏరోస్పేస్ అడ్డా!

(మొదటిపేజీ తరువాయి)

సాఫ్రన్ గ్రూపు తన ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటుకు హైదరాబాద్‌ను ఎంచుకోవడంపై సంతోషం వ్యక్తం చేస్తూ, ఈ కేంద్రం దేశంలోనే మొట్టమొదటి ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసుల సెంటర్ అని తెలిపారు.

**100 ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా..**

ఏరోస్పేస్ రంగంలో తెలంగాణ ఎగుమతులు గతేడాది రెట్టింపయ్యాయని, గడిచిన 9 నెలల్లో ఫార్మా ఎగుమతులను అధిగమించి రూ. 30 వేల కోట్లకు పైగా చేరుకున్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా విమానాల నిర్వహణపై శిక్షణ ఇవ్వడం, టాటా టెక్నాలజీస్‌తో కలిసి 100 ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా తీర్చిదిద్దడం వంటి చర్యలను ప్రస్తావించారు. హైదరాబాద్ విమానాశ్రయం సమీపంలో 30 వేల ఎకరాల విస్తీర్ణంలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని, డిసెంబర్ 8, 9 తేదీల్లో నిర్వహించబోయే 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు అందరినీ ఆహ్వానిస్తున్నామని తెలిపారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు, రాష్ట్ర పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సాఫ్రన్ గ్రూప్ చైర్మన్ రాస్ మెకలెన్స్, సీఈఓ, డైరెక్టర్ ఒలివర్ అండ్రీస్, ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్స్ సీఈవో స్టీఫెన్ క్యూయెల్, జీఎంఆర్ గ్రూపు సంస్థల చైర్మన్ జీఎం రావుతో పాటు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# కర్నాటక సీఎంగా డీకే?



## నాయకత్వమార్పుపై జోరు చర్చ

- నవంబర్ 20తో రెండున్నరేళ్ళ అగ్రిమెంట్ ముగిసిందని ప్రచారం
- సీఎం పదవికి పట్టుబడుతున్న డీకే వర్గ ఎమ్మెల్యేలు
- గతంలో సోనియా, రాహుల్ హామీతో వెనక్కుతగ్గిన డీకే
- పార్టీ కోసం ఎన్నో త్యాగాలు చేసిన డీకే శివకుమార్
- డిసెంబర్ 1లోపే నిర్ణయమన్న ప్రచారం.. రంగంలోకి రాహుల్
- శుక్రవారం సిద్ధూ, డీకేలతో హైకమాండ్ భేటీ

(మొదటిపేజీ తరువాయి)

### కీలక మంత్రాంగం

ముఖ్యమంత్రి సీటు విషయంగా, డీకే శివకుమార్ మంగళవారం అర్ధరాత్రి పీడబ్ల్యూడీ మంత్రి సతీష్ జార్కిహోళితో సమావేశం అయినట్లు సమాచారం. రహస్య ప్రాంతంలో వీరి భేటీ జరిగినట్లు మీడియాలో వార్తలు వచ్చాయి. ఇరువురి మధ్య ఉన్న విభేదాలను పరిష్కరించుకునే ప్రయత్నాల్లో భాగంగానే ఇది జరిగినట్లు తెలుస్తోంది. నాయకత్వ మార్పుపై ఊహాగానాలు వెలువడుతున్న వేళ, వీరిద్దరి రహస్య సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది.

### పరిష్కారంపై ఖర్గే క్లారిటీ

కర్ణాటకలో 'ముఖ్యమంత్రి మార్పు' అంశంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బుధవారం క్లారిటీ ఇచ్చారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డీకే శివకుమార్ మధ్య ఉన్న టగ్‌ఆఫ్‌వార్ త్వరలోనే పరిష్కారమవుతుందని చెప్పారు. 'సోనియా, రాహుల్ గాంధీ, తాను కలిసి ఈ సమస్యను పరిష్కరిస్తాం' అని ఖర్గే స్పష్టం చేశారు. రానున్న 48 గంటల్లో రాహుల్‌ఖర్గేల సమావేశం జరగనుందని, ఆ తర్వాత, శుక్రవారం సిద్ధరామయ్య, డీకేఎస్‌లను ఢిల్లీకి పిలిపించనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

### 200 శాతం శివకుమారే సీఎం

కర్ణాటక రామనగర్ ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ మంగళవారం మాట్లాడుతూ, కాంగ్రెస్ చీఫ్ శివకుమార్ పట్ల సానుభూతితో ఉన్నారని, పైగా 100 మంది ఎమ్మెల్యేలు ఆయనకు మద్దతుగా ఇస్తున్నారని పేర్కొన్నారు. కనుక శివకుమార్ 200 శాతం కర్ణాటక ముఖ్యమంత్రి అవుతారని చెప్పారు.

### వదలనంటున్న సిద్ధూ

2023 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ సమయంలో మొదటి రెండున్నర సంవత్సరాలు సిద్ధరామయ్య, తరువాతి రెండున్నర సంవత్సరాలు డీకే శివకుమార్ ముఖ్యమంత్రిగా ఉండాలని ఒప్పందం చేసుకున్నారు. వాస్తవానికి ఈ ఒప్పందం ప్రకారం ఈ నవంబర్ 20తో సిద్ధరామయ్యకు ఇచ్చిన గడువు ముగిసింది. కానీ సీఎం పీఠం వదులుకోవడానికి సిద్ధరామయ్య సిద్ధంగా లేరు. దీనితో డీకే వర్గం సీఎం పీఠాన్ని శివకుమార్‌కు అప్పగించాలని అధిష్ఠానంపై ఒత్తిడి తెస్తోంది. ఒప్పందం ప్రకారం డీకే శివకుమార్ సీఎం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కన్నడ నాట ప్రచారం జరుగుతోంది. మరోవైపు బీజేపీ కూడా డీకేకు కన్నుగీటుతోంది.

# పదవులను వేలం వేస్తే చట్ట పరమైన చర్యలు

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**యాదాద్రి భువనగిరి, మహా:** జిల్లాలో సర్పంచ్ , వార్డు సభ్యుల పదవులను వేలం ద్వారా దక్కించు కోవాలని చూసినా, వేలం వేసే ప్రయత్నం చేసినా చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో జరుగుతున్న ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలని సూచించారు. అలా కాకుండా వేలం పద్ధతిలో దక్కించుకోవడం నేరమని అన్నారు. ఎక్కడైనా వేలం పాటలు జరిగినా, ప్రయత్నాలు చేసినా టోల్ ఫ్రీ నంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు.



# జిల్లా కోర్టులో రాజ్యాంగ దినోత్సవం

**భువనగిరి, మహా:** తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం వారి ఆదేశాల మేరకు బుధవారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ జయరాజు భువనగిరి కోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులు , కోర్టు సిబ్బంది అందరితో జిల్లా కోర్టు హాలులో రాజ్యాంగ పీఠిక చదివించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రపంచములోనే లిఖిత పూర్వక అతి పెద్ద రాజ్యాంగమని అందరం రాజ్యాంగ బద్ధులమై ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమములో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి పి ముక్తిదా, పోక్సో కోర్టు అదనపు జిల్లా న్యాయమూర్తి మిలింద్ కాంబ్లే, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి యం. ఉషశ్రీ, అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎన్ శ్యాంసుందర్, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి మాధవిలత, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి స్వాతి, భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వి.వి. గౌడ్ మరియు న్యాయవాదులు పాల్గొన్నారు.

# చరిత్ర తిరగరాసేలా పెట్టుబడుల సదస్సు

(మొదటిపేజీ తరువాయి)

ఆహ్వానితులకు ఎక్కడా లోటు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సదస్సుకు హాజరు కావాలని ఇప్పటికే 2,600 మంది ప్రతినిధులకు ఆహ్వానాలు అందించామని అధికారులు సమావేశంలో వివరించారు. పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదుర్చుకునే విషయంలో స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి సూచించారు. విభాగాల వారీగా అంశాలపై మాట్లాడేందుకు వక్తలకు సంబంధించిన పక్కా ప్రణాళికను సిద్ధం చేయాలని, వారికి సమయం ముందుగానే నిర్దేశించి క్రమశిక్షణతో కూడిన ప్రణాళిక ఉండాలని సీఎం చెప్పారు. ఒక్కో ఈవెంట్‌కు ఒక్కో సీనియర్ ఐఏఎస్ అధికారిని బాధ్యుడిగా నియమించాలని సూచించారు. సమ్మిట్ కోసం ఏర్పాటు చేస్తున్న స్టాల్స్ డిజైన్లను అధికారులు వివరించగా, మౌలిక సదుపాయాల కల్పన, సంక్షేమం, పరిశ్రమలు, వైద్య రంగాలకు సంబంధించిన స్టాల్స్ విషయంలో అవసరమైన జాగ్రత్తలను ముఖ్యమంత్రి సూచించారు. సమ్మిట్ సందర్భంగా ప్రదర్శించే డ్రోన్ షో తెలంగాణ బ్రాండ్ ఇమేజీని పెంచే విధంగా ఉండాలని, అదే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ సదస్సుకు సంబంధించిన అన్ని డిజైన్లు నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.



# జన్మదిన వేడుకలలో పాల్గొన్న ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



**వలిగొండ, మహా:** శంషాబాద్ లోని ఐరా కన్వెన్షన్ హాల్ లో మంగళవారం రాత్రి జరిగిన వలిగొండ మాజీ జడ్పీటీసీ వాకిటి పద్మ అనంత రెడ్డి మనవరాలు "తార" జన్మదిన వేడుకలకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అదే విధంగా ఈ జన్మదిన వేడుకలకు అతిథులుగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, పోతనక్ ప్రమోద్ కుమార్, కుసుబా శ్రీనివాస్ పంతులు, గోలి పింగల్ రెడ్డి, సోలిపురం శ్రీకాంత్ రెడ్డి, తుర్కపల్లి మాజీ సర్పంచ్ తుమ్మల యుగేందర్ రెడ్డి, వలిగొండ మాజీ సర్పంచ్ లలిత శ్రీనివాస్, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, అరూరు గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర నరసింహ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజ్యాంగ దినోత్సవం శుభాకాంక్షలు

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



**యాదాద్రి భువనగిరి, మహా:** జిల్లా ప్రజలందరికి భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం నాడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సమక్షంలో జిల్లా అధికారులు, సిబ్బంది అందరూ ప్రతిజ్ఞ చేశారు. "భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక సార్వభౌమ ,సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యముగా నిర్మించుటకు, పౌరులందరికీ సామాజిక, ఆర్థిక రాజకీయ న్యాయాన్ని , భావము, భావ ప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనలతోకూడిన స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను, అంతస్తులోనూ, అవకాశంలోనూ సమానత్వాన్ని చేకూర్చుటకు, అందరిలోనూ వ్యక్తి గౌరవమును, దేశ సమగ్రతను, తప్పక తీసుకొచ్చే శోభ్రాతృత్వాన్ని పెంపొందించుటకు సత్యనిష్ఠ పూర్వకంగా తీర్మానించుకొని, రాజ్యాంగ పరిషత్ 1949వ సంవత్సరం నవంబర్ 26వ తేదీన ఆమోదింపబడి, చట్టబద్ధం చేసుకుని మాకు మేము సమర్పించుకుంటు, అఖండతను కాపాడేందుకు అంకిత భావంతో కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జయమ్మ, ఏ.ఓ జగన్మోహన్ ప్రసాద్ , వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# పంచాయతి ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

**రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్**



**యాదాద్రి భువనగిరి, మహా:** పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని పంచాయతీ ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు ఆదేశాలు, సూచలను జారీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్న గ్రామ పంచాయతీలకు 2వ సాధారణ ఎన్నికలను డిసెంబర్ 11న మొదటి విడత, డిసెంబర్ 14న రెండవ విడత, డిసెంబర్ 17న మూడవ విడత పోలింగ్ జరగనున్నట్లు తెలిపారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి అప్ డేట్ చేసిన రిజర్వేషన్లు, పోలింగ్ దశ, పోలింగ్ కేంద్రాల జియో లోకేషన్ వివరాలు టిపోల్ వెబ్ సైట్ లో నవీకరించాలని తెలిపారు. టిపోల్ వెబ్ సైట్ ద్వారా వచ్చే ఫిర్యాదుల పరిష్కారం కోసం జిల్లాలో నోడల్ అధికారిని నియమించాలని, ఎన్నికల కమిషన్ నుంచి వచ్చే ఫిర్యాదులను మూడు రోజులలో పరిష్కరించాలని అన్నారు. పోలింగ్ క్రేంద్రాల జాబితా,డిజిటల్ వివరాలను టి పోల్ లో నమోదు చేయాలని, పోలింగ్ కేంద్రాలలో లైట్, పవర్, ర్యాంప్, ఫర్నిచర్, భద్రతను చూసుకోవాలని, 2 కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాల్లో ఉన్న భవనం దగ్గర హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, వెబ్ క్యాస్టింగ్ జరిగే పోలింగ్ కేంద్రాల వివరాలు పంపాలని, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు మండల కేంద్రాలో ఉండాలని, ఒట్ల లెక్కంపు కొరకు స్ట్రాంగ్ రూంలను 3 రోజుల ముందుగా సిద్ధం చేసుకోని ఏర్పాట్లను పర్యవేక్షించుకోవాలని సూచించారు. నవంబర్ 27 నుంచి నవంబర్ 29 వరకు ప్రతిరోజు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించాలని. పంచాయతీ ఎన్నికలకు సంబంధిత రిటర్నింగ్ అధికారులు వద్ద నామినేషన్ దాఖలు చేసేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన,అప్పిళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా అవసరమైన మార్గదర్శకాల జిల్లా ఎన్నికల అధికారులు జారీ చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రింటర్లు అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార కరపత్రాల ముద్రణ చేయకుండా సెక్షన్ 216 టిపిఆర్ చట్టం కఠినంగా ఆమలు చేయాలని ఆదేశించారు. ఎన్నికల ప్రచారం సంబంధించి అభ్యర్థుల వ్యయ వివరాలను నమోదు చేసేందుకు ధరలను ఖరారు చేయాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ లకు ఎన్నికల కమిషనర్ సూచించారు. ప్రతి మండలానికి ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, ఒక ఏ.ఈ.ఓ (సహాయ వ్యయ వివరాల నమోదు అధికారి), ప్రతి జిల్లాకు ఒక స్టాటిక్ సర్వేలెన్స్ బృందం ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తప్పనిసరిగా జరిగేలా పర్యవేక్షించాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎం.సి.ఎం.సి కమిటి, జిల్లా మీడియా సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో వినియోగించే ఎలక్ట్రానిక్ వీడియోలకు ముందుగా ఎం.సి.ఎం.సి అనుమతి ఉండాలని అన్నారు. ఎన్నికల దృష్ట్యా తనిఖీలు నిర్వహించే నేపద్యంలో రైతులు పంట డబ్బులు తీసుకుని వెళ్లే సమయంలో తప్పనిసరిగా రశీదు పెట్టుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఎం.సి.సి అమలులో నిర్వహించే తనిఖీలలో నగదు, బంగారం, ఇతర పరికరాలు సీజ్ చేసే సమయంలో తప్పనిసరిగా రశీదు అందించాలని, సీజ్ చేసిన పరికరాలకు సంబంధించిన ఆధారాలు సమర్పించేందుకు ఏ అధికారి ముందు హాజరు కావాలని వివరాలు ఆ రసీదు లో ఉండాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ ఎలక్షన్ కమీషనర్ కు వివరిస్తూ మొదటి దశ ఎన్నికల నిర్వహణ సాఫీగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు పునచరణ శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. నామినేషన్ ప్రక్రియకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి బృందాలను నియమించడం జరిగిందని , మొదటి విడత నామినేషన్ల స్వీకరణ సందర్భంగా పూర్తి సంసిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు నోడల్ ఆఫీసర్ లు, ఎంపీడీఓ లు తదితరులు పాల్గొన్నారు

# గురువారం, సోమవారం ప్రత్యేక గ్రీవెన్స్, ఉద్యోగవాని రద్దు

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**యాదాద్రి భువనగిరి, మహా:** ఈ నెల 25 న గ్రామ పంచాయతీ ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చినందున ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం, ప్రతి గురువారం నిర్వహించే ప్రత్యేక గ్రీవెన్స్ ,ఉద్యోగవాణి కూడా రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ హనుమంతరావు నేడొక ప్రకటనలో తెలిపారు. కావున జిల్లాలోని ప్రజలు గమనించి ఎన్నికల నియమావళి పూర్తి అయ్యే వరకు సోమవారం, గురువారం ఫిర్యాదులు ఇచ్చేందుకు కలెక్టరేట్ కు రావద్దని తెలిపారు.




# రాజ్యాంగ దినోత్సవ ర్యాలీ

**భువనగిరి, మహా:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లోని జిగ్జీవన్ రామ్ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం రాజ్యాంగ ర్యాలీని నిర్వహించారు... వునాయక చౌరస్త లోఅంబేద్కర్ విగ్రహనికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు అనంతరం పలువురు నేతలు మాట్లాడుతూ... ప్రపంచ దేశాలే కీర్తించే అత్యున్నతమైన రాజ్యాంగాన్ని వెయ్యేండ్ల ముందుచూపుతో అన్ని అంశాలను జోడించి మనకు అందించిన భారత రాజ్యాంగ నిర్మాత డా,, బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి, రాజ్యాంగ రచనలో తోడ్పాటును అందించిన మహనీయులకు సలాం చేస్తూ రాజ్యాంగం ఆమోదించబడ్డ ఈరోజును పురస్కరించుకుని రాజ్యాంగం ప్రబోధించిన సామాజిక న్యాయం, స్వేచ్ఛ, సాంఘీక సమానత్వమే రాజ్యాంగం యొక్క ఆశయమని వాటిని నెరవేర్చడం, రాజ్యాంగ ఫలాలు ప్రజలకు అందించడం పాలకుల కర్తవ్యమని అందుకు ఇకనైనా రాజ్యాంగాన్ని సంపూర్ణంగా అమలు చేయాలని కోరుతూ దేశ ప్రజలందరికీ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు భారత రాజ్యాంగం ర్యాలీలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ MD ఆవేజ్ చిస్తీ, మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖ బాబు రావు, దళిత నాయకులు బట్టు రామచంద్రయ్య , బర్రె జహంగీర్ , మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె సుదర్శన్ ,బండారు రవివర్ధన్, ఇటుకల దేవేందర్ మాదిగ ,కనుకుంట్ల రమేష్ కోటి, కర్తల శ్రీనివాస్, పడిగల ప్రదీప్,చిలువేరు రమేష్, దర్గాయి గణేష్ ,నల్ల కృష్ణ ఈరపక నర్సింహ, md ఇమ్రాన్,సిర్పంగా సుభాష్ దిరవత్ రాజేష్ నాయక్,,బర్రె ప్రమీల ,బర్రె నరేష్ ,ముత్యాల జలందర్ ,md అతహర్ నగరం శంకర్ ,సిర్పంగా శివలింగం ,కొల్లూరి రాజు,దుబ్బ రామకృష్ణ ,గ్యాస్ చిన్న, బర్రె నగేష్,బొడ్డు కృష్ణ, మెడి కొటేష్, Md లయిక్ అహ్మద్, బాణోత్ వెంకట్ నాయక్, సున్నం లక్ష్మినారాయణ ,బండారు జహంగీర్,నల్ల కృష్ణ,దండు నరేష్,శోభన్ బాబు , బొంతల నర్సింహలు తదితరులు పాల్గొన్నారు.....

# రోడ్డు ప్రమాదాలు వివరించాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



**యాదాద్రి భువనగిరి, మహా:** రోడ్డు ప్రమాదాలలో విలువైన ప్రాణాలను కాపాడటానికి, పకడ్బందీగా చర్యలు చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు . బుధవారం వి. సి సమావేశ మందిరంలో రోడ్డు భద్రత పై జిల్లా స్థాయి అధికారులతో సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో రహదారి భద్రతా చర్యలు కీలకమైనవని అన్నారు. ఈ చర్యలను తీసుకోవడంలో అన్ని శాఖల మధ్య సమన్వయం అవసరమని,ప్రతి శాఖ సమిష్టిగా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న ప్రదేశాలను గుర్తించి ఇకపై అక్కడ ప్రమాదాలు సంభవించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ప్రత్యేకించి పోలీస్ శాఖ గుర్తించిన బ్లాక్ స్పాట్లు, సూచించిన ప్రదేశాలలో ప్రమాదాల నివారణకు ఆర్ అండ్ బి,నేషనల్ హైవే ,అలాగే ఇతర శాఖలు పూర్తి సహకారం అందించి ప్రమాదాలను నివారించేందుకు సహకరించాలన్నారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్లు) గుర్తించి ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలన్నారు. నేషనల్ హైవే మీద ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్నచోట్ల ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. రోడ్లపై రుంబుల్ స్ట్రిప్స్, స్టడ్స్, సూచిక బోర్డులు, బ్లింకర్స్ వంటి ఏర్పాటుచేయాలనిసూచించారు. ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు అన్ని శాఖల మధ్య సమన్వయంతో జిల్లాల్లో రోడ్డు ప్రమాదాలు సంభవించకుండ పటిష్టంగా ఏర్పాట్లు చేయాలన్నారు. అధిక వేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వేగ పరిమితిని ఖచ్చితంగా అమలుచేయాలన్నారు. అవసరమైన చోట్ల సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. డీసీపీ ఆకాంక్ష యాదవ్ మాట్లాడుతూ ఎక్కువగా ప్రమాదాలు జరిగే స్పాట్స్ ని గుర్తించాలన్నారు. రోడ్డులు సరిగా లేని చోట్ల, వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు. ఎక్కువగా ప్రమాదాలు జరిగే చోట సూచిక బోర్డులను, బ్రింకర్స్, స్పీడ్ లిమిట్ బోర్డ్స్ లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఏసీపి లక్ష్మీనారాయణ, ట్రాఫిక్ ఏసిపి ప్రభాకర్ రెడ్డి, ఆర్ డి ఓ కృష్ణా రెడ్డి, జిల్లా రోడ్లు భవనాల అధికారి సరిత, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామరాజు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

**సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్ వీరయ్య డిమాండ్**




**భువనగిరి, మహా:** కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్ వీరయ్య డిమాండ్ చేశారు. జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్,సంయుక్త కిసాన్ మోర్చా ఆల్ ఇండియా కమిటిలు ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం జిల్లా కేంద్రం భువనగిరి ప్రిన్స్ చౌరస్తా వద్ద సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం,సీఐటీయూ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ నవంబర్ 26 1949న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు అని భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నదని అన్నారు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులకు భంగం కలిగించే పద్ధతి నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తూ నేడు రాజ్యాంగాన్ని ఎత్తివేసే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. అందులో భాగంగా దేశ స్వాతంత్ర్యానికి పూర్వం నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకు వచ్చారని వాటి అమలు కోసం నవంబర్ 21 న నోటిఫికేషన్ విడుదల చేశారని వెంటనే నోటిఫికేషన్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దేశ రైతాంగాన్ని మోసంచేస్తూ కేంద్ర బిజెపి ప్రభుత్వం మూడు వ్యవసాయ నల్ల చట్టాలు తెచ్చారని దానికి వ్యతిరేకంగా 750 మంది రైతులు ప్రాణ త్యాగాలు చేసి పోరాడితే దిగొచ్చిన నరేంద్ర మోడీ రద్దు చేస్తున్నట్లు ప్రకటించి నేటికి అమలు చేయకుండా దొంగ నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. మరో పోరాటానికి రైతాంగం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మరో వైపు నూతన లేబర్ కోడ్ లను తీసుకువచ్చి దేశ కార్మిక వర్గాన్ని అంధకారంలోకి నెట్టారని విమర్శించారు. కార్మికుల పని గంటలను 8 నుండి 12 గంటలకు పెంచుతూ యూనియన్లు ఏర్పాటు చేసుకునే హక్కును,సమ్మె హక్కును ప్రశ్నార్థకం చేసి లేబర్ కోడ్ లను తీసుకువచ్చారని విమర్శించారు.300 లోపు కార్మికులు పనిచేసే పరిశ్రమలను యాజమాన్యాలు ఏవిధమైన ప్రభుత్వ అనుమతులు లేకుండా మూసివేసే అధికారం యాజమాన్యాలకు కట్టబెట్టారని, పరిశ్రమలలో పర్యవేక్షణ చేసే ఫ్యాక్టరీస్ ఇన్స్పెక్టర్ ను తొలగించి వారి స్థానంలో ఫెసిలిటేటర్ ను తీసుకువచ్చారని మరో వైపు పరిశ్రమలలో సంవత్సరాల తరబడి పనిచేసే వారినీ పర్మినెంట్ చేసే విధానం ఎత్తివేశారని వారి స్థానంలో ఫిక్స్ డ్ టర్మ్ ఎంప్లాయ్ నీ తీసుకువచ్చి కార్మికులకు పని భద్ర లేకుండా చేశారని విమర్శించారు. కార్మిక హక్కులను కాపాడడం కోసం లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో కార్మికులు ,ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి యండి జహంగీర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు బొల్లు యాదగిరి,కొండమడుగు నరసింహ, సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి,కల్లూరి మల్లేశం,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు కృష్ణా రెడ్డి,AITUC జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వారి రామేశ్వరి,బీGMPS జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు,డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, అవాజ్ జిల్లా కార్యదర్శి యంఎ ఎక్బాల్, ఎన్‌పీఆర్‌డీ జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్, ప్రజా సంఘాల నాయకులు గుంటొజు శ్రీనివాస చారి, దాసరి పాండు,యండి పాషా, సిరిపంగి స్వామి, గంగదేవి సైదులు, బొడ్డుపల్లి వెంకటేష్,రాచకొండ రాములమ్మ, గోసిక కర్నాకర్,ఫైళ్ళ గణపతి రెడ్డి, బల్గురి అంజయ్య పాల్గొన్నారు.

**మహా, ప్రత్యేకం:** హైదరాబాద్... ఒకప్పుడు కేవలం చారిత్రం, సంస్కృతి, ఐటి అభివృద్ధి, ఫార్మా కేపిటల్ గా మాత్రమే పేరు గాంచిన ఈ మహానగరం. ఇప్పుడు పట్టణ పరిపాలన పరిమాణంలో దేశాన్ని ఆశ్చర్యపరిచే కొత్త విస్తీర్ణంతో ముందుకు దూసుకెళ్తోంది. రాష్ట్రప్రభుత్వం 27 శివారు మునిసిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయడంతో, నగర పరిధి 2053 చదరపు కిలోమీటర్లకు విస్తరించింది. ఇది కేవలం సంఖ్యలో పెరుగుదల కాదుహైదరాబాద్‌ను ప్రపంచ మ్యాప్‌పై మెగాసిటీగా నిలబెట్టే జెండా. సీఎం రేవంత్ రెడ్డి విజన్ కు కార్యరూపం. శతాబ్దాల పైన చరిత్ర కలిగిన ఈ నగరం సాంప్రదాయం, ఆధునికత, శాస్త్ర సాంకేతికం, ఆర్థిక వివిధత ఇవన్నీ ఒక్కటిగా కలసి "స్మార్ట్ మెగా మెట్రోపాలిస్" వైపు సాగుతోంది.

## హైదరాబాద్ vs దేశంలోని ప్రధాన నగరాలు – విస్తీర్ణ పోలిక

| నగరం | విస్తీర్ణం (చ.కి.మీ) |
|---|---|
| హైదరాబాద్ (కొత్త జీహెచ్ఎంసీ) | 2053 |
| ఢిల్లీ | 1484 |
| బెంగళూరు | 741 |
| ముంబై | 603 |
| చెన్నై | 426 |

ఈ సంఖ్యలనే చూస్తే హైదరాబాద్ ఇప్పుడు విస్తీర్ణ పరంగా దేశంలోని అన్ని ప్రధాన నగరాలకంటే ముందంజలో నిలిచిందని స్పష్టమవుతోంది. ఒకప్పుడు ఢిల్లీ – బెంగళూరు – ముంబై లతో పరిమాణ పోలిక సాగినపుడు, ఇప్పుడు దేశ పట్టణాల భౌగోళిక అధ్యాయంలో కొత్త బెంచ్ మార్క్ హైదరాబాద్.



# మెగా సిటీ

## ఇండియా నంబర్ వన్.. విలీనాలతో.. విస్తరణలో హైదరాబాదే తోపు

### ప్రపంచస్థాయి రాజధానిగా


ప్రణాళికా బద్ధమైన అభివృద్ధి, రాజధానిని ప్రపంచ స్థాయి మౌలిక సౌకర్యాలతో తీర్చిదిద్దేందుకు రాష్ట్ర సర్కార్ శివారు మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను కలిపి 27 పట్టణ స్థానిక సంస్థలను(యూఎల్‌బీ) జీహెచ్ఎంసీలో విలీనం చేసేందుకు సమాయత్తమైంది. 650 చ.కి.మీ పరిధిలో ఉన్న జీహెచ్ఎంసీని 2,053 చ.కి.మీ పరిధికి విస్తరించేందుకు చర్యలు ప్రారంభించింది. ముఖ్యమంత్రి విజన్ తో హైదరాబాద్ వరల్డ్ మెగాసిటీగా మారబోతోంది.

### త్వరలోనే వార్డుల పునర్విభజన

ఓఆర్ఆర్ పరిధిలోని ప్రాంతాలన్నింటినీ టీసీయూఆర్ (తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్)గా పేర్కొంటూ ఒకే గొడుకు కింద అభివృద్ధి చేయాలనేది ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. కానీ టీసీయూఆర్లో ప్రస్తుతం నాలుగు రకాల పాలన ఉంది. ఈ వ్యత్యాసాలను తొలగించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనిపై త్వరలోనే జీవో నెం.570 ప్రకారం వార్డుల పునర్విభజన చేపట్టనున్నారు.

### గ్రామాల విలీనంతో మొదలు

ఔటర్ రింగ్ రోడ్డు వరకు ఒకే నగరమనే ప్రక్రియ అంచెలంచెలుగా జరుగుతోంది. సెప్టెంబరు 2, 2024లో ఆర్డినెన్స్ ద్వారా 51 గ్రామ పంచాయతీలను ప్రభుత్వం చుట్టు పక్కలున్న పట్టణ స్థానిక సంస్థ(యూఎల్‌బీ)ల్లో విలీనం చేసింది. ఆయా 27 యూఎల్‌బీల పాలకమండళ్ల పదవీ కాలం జనవరి, 2025లో పూర్తయింది. జీహెచ్ఎంసీ పాలకమండలి పదవీ కాలం ఫిబ్రవరి 11, 2026తో ముగియనుంది. ప్రస్తుత పాలకమండలి విలీనంపై ఎలాంటి అభిప్రాయం తెలిపినప్పటికీ తర్వాత జీహెచ్ఎంసీలో నియమితులయ్యే ప్రత్యేక కమిషనర్ శివారులోని 27 యూఎల్‌బీల విలీనాన్ని ఆమోదిస్తారు. శివారు ప్రాంతాలను విలీనం చేయడమంటే జీహెచ్ఎంసీ హద్దులను ఓఆర్ఆర్ వరకు విస్తరించడం. కానీ అది జరగాలంటే విశాల నగరాన్ని ఎన్ని సర్కిళ్లు, డివిజన్లు, జోన్లుగా విభజించాలి జనాభా విభజన, ఆదాయ వనరుల పంపకం వంటి అంశాలపై సమగ్ర చర్చ జరగాలి. రాజకీయ, సామాజిక అంశాలను పరిగణనలోకి తీసుకుని సర్కార్ తదుపరి నిర్ణయం తీసుకుంటుందని అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్లో నిజాం నవాబుల పాలన నుంచి ఇప్పటివరకూ అంచెలంచెలుగా ఎదుగుతూ వస్తోంది. ఔటర్ రింగ్ లోపల ఉన్న 20 మున్సిపాల్టీలు, 7 కార్పొరేషన్లు బల్దియాలో విలీనమయ్యే ప్రక్రియకు అడుగుపడడంతో జీహెచ్ఎంసీ విస్తీర్ణం మరింత పెరిగింది. 55 చ.కి.మీ విస్తీర్ణంతో మొదలైన ఈ మహానగరం అభివృద్ధి ప్రణాళిక నేడు 2 వేల చదరపు కిలోమీటర్లకు విస్తరిస్తోందంటే ఏ స్థాయిలో విస్తీర్ణం ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.




## నగర విస్తరణ ఇలా...

- నిజాం ప్రభుత్వం 1869లో పురపాలక వ్యవస్థను అమల్లోకి తెచ్చింది. అప్పట్లో హైదరాబాద్ జనాభా 3.5 లక్షలు దాని విస్తీర్ణం 55 చదరపు కిలోమీటర్లు ఉంది.
- 1933లో హైదరాబాద్ నగరపాలక సంస్థ (హెచ్ఎంసీ) ఏర్పాటు చేశారు.
- 1950లో సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటైంది.
- 1955లో హైదరాబాద్, సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లను ఒకటిగా చేసి హెచ్ఎంసీ చట్టం-1955ను అమల్లోకి తీసుకొచ్చారు.
- 2007లో రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లోని 12 మున్సిపాల్టీలు, 8 గ్రామ పంచాయతీలను హెచ్ఎంసీలో విలీనం చేసి జీహెచ్ఎంసీని ఏర్పాటు చేశారు.
- 2019లో జీహెచ్ఎంసీ పరిధిని ఆరు జోన్లు, 150 డివిజన్లుగా విభజించారు. ప్రస్తుతం జీహెచ్ఎంసీ విస్తీర్ణం 650చ.కి.మీ. ఉంది.
- ఇటీవల శివారులోని మున్సిపాల్టీలను విలీనం చేసే ప్రక్రియ మొదలైంది. దాంతో నగర విస్తీర్ణం 2 వేల చ.కి.మీలు దాటింది.
- ఈ మహా నగరాన్ని మూడు నగరపాలక సంస్థలుగా విభజించాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. డివిజన్ల పునర్విభజన, సర్కిళ్లు, జోన్ల హద్దులపై ఫిబ్రవరి, మార్చి నాటికి స్పష్టత రానుంది.



# భారత రాజ్యాంగం స్ఫూర్తిదాయకం

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హన్మకొండ మహా;** ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశ రాజ్యాంగం అందరికీ స్ఫూర్తి దాయకమని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ హాలులో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతామని అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో ప్రజలకు ప్రాథమిక హక్కులు, విధులు కల్పించారని పేర్కొన్నారు. మన దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ ఇంత పటిష్టంగా ఉండడానికి స్ఫూర్తిదాయకమైన రాజ్యాంగం ఉండటమేనని అన్నారు. రాజ్యాంగం ఇచ్చిన స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, మెప్మా పీడీ జోనా, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, ఇతర అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాలలో భారత రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు

**వరంగల్ కలెక్టరేట్ లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు**



**వరంగల్ మహా;** దేశంలో అందరికీ అన్ని రంగాల్లో సమాన అవకాశాలు దక్కుతున్నాయంటే అది రాజ్యాంగం కల్పించిన గొప్పతనమేనని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని వరంగల్ కలెక్టరేట్ లో బుధవారం ఘనంగా నిర్వహించారు. అధికారులు, సిబ్బందితో కలెక్టర్ రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ లోని మన రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ రాజ్యాంగ విలువలు, పౌర హక్కులు, కర్తవ్యాలు, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి రాజ్యాంగ ప్రాముఖ్యతను వివరిస్తూ రాజ్యాంగ పరిరక్షణ, దేశ అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, ప్రజాసేవలో నిబద్ధతతో ఉండాలని సూచించారు. రాజ్యాంగంకల్పించినహక్కులద్వారానేనేడుఅందరూ ఫలాలు అందుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిపిఓ కల్పన, డిబిసిడిఓ. పుష్పలత, ఆర్డీఓ లు సుమా, ఉమారాణి, డిపిఆర్ ఓ ఎండి అయూబ్ అలీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయండి

**రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని**




**వరంగల్ మహా;** పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ రాణి కుముదిని అన్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ రాణి కుముదిని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, సీపీలతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వరంగల్ జిల్లా నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డీసీపీ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న గ్రామ పంచాయతీలకు 2వ సాధారణ ఎన్నికలను మూడు విడుతలలో నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని, డిసెంబర్ 11న మొదటి విడత, డిసెంబర్ 14న రెండవ విడత, డిసెంబర్ 17న మూడవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగనున్నట్లు తెలిపారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి గ్రామానికి నవీకరించిన రిజర్వేషన్లు, ఏ విడత పోలింగ్ ఉంటుంది, పోలింగ్ కేంద్రాల జియో లోకేషన్ వివరాలు వెంటనే టిపోల్ వెబ్ సైట్, యాప్ లో నమోదు చేయాలని అన్నారు. టిపోల్ వెబ్ సైట్, యాప్ లో వచ్చే ఫిర్యాదుల పరిష్కారం కోసం జిల్లాలో నోడల్ అధికారిని నియమించాలని, ఎన్నికల కమిషన్ నుంచి వచ్చే ఫిర్యాదులను మూడు రోజులలో పరిష్కరించాలని అన్నారు. నవంబర్ 23న ఫైనల్ చేసిన ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల ప్రకారం పంచాయతీ ఎన్నికల నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 2 కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్న భవనం దగ్గర హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, వెబ్ క్యాస్టింగ్ జరిగే పోలింగ్ కేంద్రాల వివరాలు పంపాలని, పోలింగ్ కేంద్రాలలో మంచి వెలుతురు, ఫర్నిచర్, పవర్ సరఫరా వంటి ఏర్పాట్లు చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 27న ఉదయం 10.30 గంటల వరకు విడుదల చేయాలని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు పంచాయతీ పరిధిలోని ఓటరు జాబితా వివరాలను ప్రచురించాలని అన్నారు. నవంబర్ 27 నుంచి నవంబర్ 29 వరకు ప్రతిరోజు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించాలని అన్నారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధిత రిటర్నింగ్ అధికారులు వద్ద నామినేషన్ దాఖలు చేసేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. నామినేషన్ల పరిశీలన నవంబర్ 30 న సాయంత్రం 5 గంటల వరకు పూర్తి చేసి చెల్లుబాటైన నామినేటెడ్ అభ్యర్థుల జాబితాను ప్రకటించాలని అన్నారు. అభ్యర్థుల జాబితా పై అప్పీళ్ళ కోసం డిసెంబర్ 01, సాయంత్రం 5 గంటల వరకు గడువు ఉంటుందని, డిసెంబర్ 2 నాడు అప్పీళ్ళ పరిష్కరించాలని, నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబర్ 03 మధ్యాహ్నం మూడు గంటల వరకు గడువు ఉంటుందని, అదే రోజు పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రచురణ చేయాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా అవసరమైన మార్గదర్శకాల జిల్లా ఎన్నికల అధికారులు జారీ చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రింటర్లకు అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార కరపత్రాలు ముద్రణ చేయవద్దని ఆదేశాలు జారీ చేయాలని, ఎన్నికల ప్రచారం సంబంధించి అభ్యర్థుల వ్యయ వివరాలను నమోదు చేసేందుకు ధరలను ఖరారు చేయాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ లకు ఎన్నికల కమిషనర్ సూచించారు. ప్రతి మండలానికి ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, ఒక ఏ.ఈ.ఓ (సహాయ వ్యయ వివరాల నమోదు అధికారి), ప్రతి జిల్లాకు ఒక స్టాటిక్ సర్వేలెన్స్ బృందం ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తప్పనిసరిగా జరిగేలా పర్యవేక్షించాలని అన్నారు.

# రిలయన్స్ స్మార్ట్ స్టోర్ కు రూ.50 వేలు జరిమాన



**వరంగల్ మహా;** పార్కింగ్ నిబంధనలు ఉల్లంఘించి రోడ్డు పైన వాహనాలు పార్కింగ్ చేయడమే కాకుండా సెల్లార్ ను స్టోర్ గా వినియోగిస్తున్న నేపథ్యం లో బల్దియా కమిషనర్ ఆదేశాల మేరకు రిలయన్స్ స్మార్ట్ స్టోర్ యాజమాన్యానికి రూ.50 వేల జరిమానా విధించినట్లు బల్దియా ఏ సి పి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం కమిషనర్ క్షేత్ర స్థాయి పర్యటన లో భాగంగా పోచమ్మ మైదాన్ ప్రాంతం లోకి చేరుకున్న క్రమంలో ట్రాఫిక్ జామ్ కావడం గమనించి పరిశీలించగా రిలయన్స్ స్మార్ట్ స్టోర్ వారు సెల్లార్ ను స్టోర్ (గిడ్డంగి గా) వినియోగిస్తూ వాహనాలను రోడ్డు పై నిలపడం వల్ల ట్రాఫిక్ జామ్ అయ్యి ప్రజలకు ఇబ్బందిగా మారిన క్రమం లో అందుకు కారణమైన సదరు స్టోర్ యాజమాన్యానికి జరిమాన విధించాలని ఆదేశించిన నేపథ్యం లో పెనాల్టీ విధించామని ఈ సందర్భంగా ఏ సి పి తెలిపారు. ఎంతో కాలంగా జరుగుతున్న స్టోర్ నిర్వాహకాన్ని, ట్రాఫిక్ జామ్ తో ప్రజలు పడుతున్న ఇబ్బందులను కమిషనర్ స్వయంగా గమనించి స్టోర్ కు జరిమానా విధించాలని ఆదేశాల ఇచ్చిన మేరకే అధికారులు స్పందించారంటే వారు విధి నిర్వహణలో ఎంత బాధ్యతగా పనిచేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఈ కార్యక్రమం లో టి పి బి ఓ నవీన్ డి ఆర్ ఎఫ్ శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఇన్స్ స్పెక్టర్ తో పాటు కానిస్టేబుల్ సస్పెండ్



**వరంగల్ మహా;** ఇటీవల మామునూరు పోలీస్ స్టేషన్ నుండి కంట్రోల్ రూమ్ కు బదిలీ అయిన ఇన్స్పెక్టర్ ఓ. రమేష్ తో పాటు, మామూనూర్ కానిస్టేబుల్ జి. రఘును సస్పెండ్ చేస్తూ బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ ఉత్తర్వులు జారీ చేశారు. సస్పెండ్ అయిన ఇరువురు మామూనూర్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించే సమయంలో వీరి పై అవినీతి ఆరోపణలు రావడంతో అధికారుల విచారణలో వాస్తవాలు వెలుగులోకి రావడంతో పాటు వచ్చిన ఆరోపణలు నిర్ధారణ కావడంతో సీపీ వీరిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# పట్నంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి శంకుస్థాపన

**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.. ఆరు నెలల్లో పూర్తి చేయాలి అధికారులకు ఆదేశం**

**అత్యాధునిక హంగులతో వసతులు కల్పిస్తూ.. పేద ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ఆసుపత్రి నిర్మాణం**



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** పేద ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా పట్నంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే రంగారెడ్డి తెలిపారు. రూపాయి ఖర్చు లేకుండా ప్రతి ఒక్కరికీ అత్యధిక వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తూ రూ.30 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 100 పడకల ఆస్పత్రికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అత్యాధునిక హంగులతో, వచ్చిన రోగులకు సకల సౌకర్యాలు, వసతులు కల్పిస్తు 30 కోట్ల వ్యయంతో మొదటి దశ నిర్మాణం పూర్తి చేయడం జరుగుతుంది అన్నారు. పేద ప్రజలకు రూపాయి ఖర్చు లేకుండా ఉచిత వైద్యాన్ని అందించాలని లక్ష్యంతో, ప్రభుత్వం వైద్య రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో ఇప్పటికే చర్చించడం జరిగిందని, మరో రూ.50 కోట్ల వరకు నిధులు తీసుకువచ్చి రెండవ దశ నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ ఆస్పత్రి నిర్మాణంతో ఇబ్రహీంపట్నం రూపు రేఖలు మారనున్నాయని తెలిపారు. గత 50 సంవత్సరాల క్రితం నిర్మించిన అతి పురాతన భవనం కావడంతో భవనం కావడంతో రోగులకు సరైన వసతులు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. డాక్టర్లు ఉంటే మందులు ఉండవని, మందులు ఉంటే డాక్టర్లు ఉండే పరిస్థితి లేదని తెలిపారు. గతంలో వైద్యం వికటించి అనేక మంది మహిళలు మృతిచెందిన సందర్భంలో బాధిత కుటుంబాల తరఫున, ప్రతిపక్షంలో ఉన్న సరే అప్పుడు వారికి నాణ్యమైన వైద్యం అందించేందుకు హైదరాబాద్ నగరాల్లో పలు ఆస్పత్రులల్లో చేర్పించామని గుర్తు చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మొదట ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆస్పత్రి రూపురేఖలు మార్చాలని నిర్ణయించుకున్నామన్నారు. ఆ దిశగానే ఇప్పుడు మొదటి అడుగు పడిందని వివరించారు. ఆరు నెలల్లో నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. వంద పడకల ఆస్పత్రిలో అత్యాధునిక వసతులు కల్పిస్తామని వివరించారు. అంతే కాకుండా ఇబ్రహీంపట్నంలో సెంట్రల్ లైటింగ్ విధానాన్ని సైతం మారుస్తామన్నారు. ప్రజలు ఈ ఆస్పత్రిని సద్వినియోగం చేసుకునే విధంగా కృషి చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ గురునాథ్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ జడ్పీటీసీ భూపతిగల్ల మహిపాల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లిక, మాజీ కౌన్సిలర్ భాను బాబు, మాజీ ప్రజా ప్రతినిధులు పలువు పాల్గొన్నారు.



**ఎంపీ ఈటెలతో ముదిరాజ్ కార్పొరేషన్**

## చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ భేటీ

**గండిపేట, మహా:** తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ను బుధవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో ముదిరాజ్ కులస్థుల సమస్యలు, ముదిరాజ్ ఆత్మగౌరవ భవన్ నిర్మాణ విషయాలపై ప్రధానంగా చర్చించారు . ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ, ముదిరాజ్ కులస్థులందరూ ఒకేతాటిపైకి వచ్చి తమ హక్కుల సాధన కోసం పోరాడాల్సిన అవసరం ఉందని, అప్పుడే తమ హక్కులను సాధించుకోగలమని ఉద్ఘాటించారు.అనంతరం ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గారికి ఎంపీ హామీ ఇస్తూ, ముదిరాజ్ ఆత్మగౌరవ భవన నిర్మాణం మరియు ముదిరాజ్ కులస్థులను బీసీ (డి) నుంచి బీసీ (ఏ) కేటగిరీకి మార్పు చేయవలసిన విషయాలను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. ఈ ప్రయత్నానికి తాను కూడా పూర్తి మద్దతు తెలుపుతానని స్పష్టం చేశారు. అంతేకాక, ముదిరాజ్ ఆత్మగౌరవ భవన నిర్మాణానికి తన వంతు సహాయాన్ని అందిస్తానని ఎంపీ ఈటెల రాజేందర్ గారు హామీ ఇచ్చారు.

# బిఆర్ఎస్ పార్టీ పదవికి సుల్తాన్ పల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు రాజీనామా



**సర్పంచ్ బరిలో ఉంటా యాటకారి వెంకటేష్ ముదిరాజ్**

రాజేంద్రనగర్, మహా : శంషాబాద్ మండలం సుల్తాన్ పల్లి గ్రామ బీఆర్ఎస్ కమిటీ అధ్యక్ష పదవికి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని ఆ పార్టీ అధ్యక్షులు యాటకారి వెంకటేష్ ముదిరాజ్ తెలిపారు. సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో పార్టీలో లోపించిన క్రమశిక్షణపై ముఖ్య నాయకులతో కలిసి బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో క్రమశిక్షణ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీలో క్రమశిక్షణ లేని కారణంగా బిఆర్ఎస్ పార్టీ సుల్తాన్ పల్లి గ్రామ కమిటీ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. గ్రామంలో పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఒక్కరే సర్పంచ్ పదవికి పోటీలో నిలబడాలని పలుమార్లు మాట్లాడినప్పటికీ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. క్రమశిక్షణ లేని పార్టీలో తాను తనతో పాటు ఉన్న నాయకులు నిలబడడం కష్టమేనని అందుకే రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. అంకిత భావంతో పార్టీలో పని చేసిన తనకు గ్రామంలో చేసిన సేవా కార్యక్రమాల వల్లే ప్రజలలో ఆదరణ ఉందన్నారు. బిఆర్ఎస్ పార్టీ పదవికి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన తాను సర్పంచి పదవిలో ఏ పార్టీ మద్దతు లేకుండా బరిలో ఉంటానని స్పష్టం చేశారు. ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజార్టీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాటకారి సుధాకర్ ముదిరాజ్ , యాటకారి నర్సింహా ముదిరాజ్ , కుమ్మరి నర్సింహా , యాటకారి అక్షయ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ముందు చూపుకు నిదర్శనమే టెక్స్ టైల్ హబ్

- వరంగల్ ను మరింతగా అభివృద్ధి చేస్తాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- పార్టీ నేతలతో కలిసి టెక్స్టైల్ పార్క్ సందర్శన



**వరంగల్ మహా;** వరంగల్ జిల్లాలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కు ప్రస్తుతం ఉన్న పరిస్థితి కేసీఆర్ ముందుచూపుకు నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఒకప్పుడు వరంగల్ జిల్లా అంటే గుర్తుకు వచ్చేది అజాం జాహీ మిల్లు, ఇక్కడ పండే పత్తికి ఎంతో గుర్తింపుగా నిలిచిందన్నారు. ఉమ్మడి జిల్లా నేతన్నలకు ఎంతో ఉపాధి కల్పించిన ప్రాంతమని ఒక రోజు పర్యటనలో భాగంగా బుధవారం కేటీఆర్ వరంగల్ కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ ను సందర్శించిన అనంతరం పార్టీ నేతలతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన కేఎంటీపీ ప్రస్తుత పరిస్థితిని వివరించి, ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లాల్సిన ఆవశ్యకతను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఈ జిల్లా తన పూర్వ వైభవాన్ని కోల్పోయి, నేతన్నలు సూరత్, షోలాపూర్, బివాండి వంటి ప్రాంతాలకు వలసపోయే దుస్థితి ఏర్పడిందన్నారు. ఈ పరిస్థితిని మార్చి, వరంగల్ ను ఓ సూరత్ లాగా, తమిళనాడులోని తిరుపూర్ లాగా టెక్స్టైల్ హబ్ మార్చాలనే ఉద్దేశంతో ఫామ్ టు ఫ్యాషన్ అంటే నల్లరేగడి నేలల్లో పండే తెల్ల బంగారం (పత్తి) తో రైతుకు, పరిశ్రమలో పనిచేసే మహిళలకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతో భారతదేశంలోనే అతిపెద్ద టెక్స్టైల్ పార్కును ఆనాడు కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. సరిగ్గా ఎనిమిది ఏళ్ల కిందట, 2017 అక్టోబర్ 22 నాడు కేసీఆర్ ఇదే ప్రాంగణంలో కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కు కు శంకుస్థాపన చేశారన్నారు. మధ్యలో కరోనా కారణంగా రెండేళ్లు ఇబ్బంది కలిగిన, నేడు ఇక్కడికి వచ్చి చూస్తే కైటెక్స్, యంగ్వన్, గణేషా లాంటి పరిశ్రమలు దాదాపు 2530 వేల మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు కల్పించే స్థాయికి చేరుకోబోవడం సంతోషంగా ఉందని అన్నారు. మేము కిటెక్స్ పరిశ్రమను సందర్శించి, అందులోని అత్యాధునిక స్పిన్నింగ్, గార్మెంటింగ్ పరిశ్రమలను పరిశీలించడం జరిగింది. దక్షిణ కొరియాకు చెందిన యంగ్వన్ సంస్థకు కూడా పెద్ద ఎత్తున భూమిని కేటాయించడం జరిగిందన్నారు. ఆనాడు ధర్మా రెడ్డి ఎమ్మెల్యేగా ఉండి రైతులను ఒప్పించి, ఉపాధి అవకాశాల గురించి వివరించి, నచ్చజెప్పి భూసేకరణ చేశారు. ఆ కల సాకారమై పరిశ్రమలు వచ్చి 10 మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరడం చాలా సంతోషం అన్నారు. తెలంగాణను టెక్స్టైల్ హబ్ గా మార్చాలనే విజన్ తో ఈ పార్కును ఏర్పాటు చేశామన్నారు. ఈ రోజు రెండు మూడు పరిశ్రమలు తొందరగా ఉత్పత్తి పూర్తి చేసి, పూర్తి స్థాయిలో విస్తరిస్తే 3040 వేల మందికి ప్రత్యక్షంగా, రెట్టింపు పరోక్షంగా ఉపాధి అవకాశాలు దొరుకుతాయి. ఈ ప్రాంత రూపురేఖలే మారిపోయే అవకాశం ఉంది. అయితే ఇంకా కొన్ని పనులు పెండింగ్ లో కనిపిస్తున్నాయన్నారు. అప్పటి కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసిన ఫ్లై ఓవర్ పనులను పూర్తి చేయాలని, పార్క్ లోపల డ్రైనేజ్, సివరేజ్ సిస్టమ్, కామన్ ఫెసిలిటీస్ పనులు మందకొడిగా నడుస్తున్నాయి. వాటిని కూడా పూర్తి చేయాలని కోరారు. స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా ఉపాధి అవకాశాల విషయంలో చొరవ తీసుకుని స్థానికులకే ఉద్యోగాలు దొరికే విధంగా కేసీఆర్ రూపకల్పన చేసిన ఈ కార్యక్రమాన్ని (దాదాపు 15001600 ఎకరాలలో డిజైన్ చేసింది) ముందుకు తీసుకెళ్లాలన్నారు. దానికి మా పార్టీ తరపున ప్రధాన ప్రతిపక్షంగా ఎప్పటికప్పుడు మా సహకారం అందిస్తామన్నారు.

## కలెక్టరేట్‌లో ఎన్నికల సహాయక కేంద్రం ఏర్పాటు

**హన్మకొండ మహా;** గ్రామ పంచాయతీల రెండో సాధారణ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఎన్నికల సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. హన్మకొండ జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఎన్నికల సహాయక కేంద్రం 24 గంటల పాటు పనిచేస్తుందని, ఎన్నికలకు సంబంధించి సందేహాలు, ఫిర్యాదుల కోసం సహాయక కేంద్రం ఫోన్ నెంబర్ 7981975495 ను సంప్రదించాలని సూచించారు.

## వరంగల్ కలెక్టరేట్ లో ఎన్నికల సహాయక కేంద్రం ఏర్పాటు

**వరంగల్ మహా;** వరంగల్ జిల్లాలో స్థానిక సంస్థల గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని, ఏదైనా అసౌకర్యం కలిగితే ప్రజలు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. జిల్లాలో సర్పంచ్ లు, వార్డు సభ్యు లకు జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలను విజయవంతం చేయడానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని, ఎన్నికల సంఘం జారీ చేసినటువంటి నియమ నిబంధనలు ఉల్లంఘించిన, అతిక్రమించిన అనగా డబ్బు, మద్యం, బహుమతుల పంపిణీ వంటివి ఎన్నికల ఫిర్యాదుల స్వీకరణకు కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సహాయక కేంద్రం టోల్ఫ్రీ నంబర్ 18004253424, 9154252936, 0870 2530812 నెంబర్లకు తెలియజేసినచో తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రత్యేక హెల్ప్ డెస్క్ కు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి పుష్పలత నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని, హెల్ప్ డెస్క్ లో సిబ్బంది 24 గంటలు 3 షిఫ్ట్ లలో అందుబాటులో ఉంటారని, ఎన్నికలకు సంబంధించి ఏదైనా ఫిర్యాదు, సమస్య ఉన్నట్లయితే పైన తెల్పిన టోల్ ఫ్రీ నంబర్, హెల్ప్ డెస్క్ నెంబర్లకు తెలియజేయాలని కోరారు. ఎన్నికలు సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించుటకు జిల్లా ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు.



**ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి మండల**

## అధ్యక్షునిగా మోంగని శ్రీనివాస్

**మొయినాబాద్ మహా:** ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి మండల అధ్యక్షునిగా మోంగని శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎన్కెపల్లి గ్రామానికి చెందిన మోంగని శ్రీనివాస్ ను రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు జీనుకుంట్ల భాస్కర్, అధికార ప్రతినిధి వద్ది నిరంజన్, ప్రధాన కార్యదర్శి కాకి వినోద్ ల ఆధ్వర్యంలో ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి మొయినాబాద్ మండల అధ్యక్షునిగా నియమించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మోంగని శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు కర్నే శ్రీశైలం అన్నా ఆశయాలను ముందుకు తీసుకుపోవడమే లక్ష్యంగా రంగారెడ్డి జిల్లాలోని అన్ని మండలాలలో ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితిని బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవేందర్, నవీన్, రాహుల్, నాగరాజు, మహేష్, రాజు, ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సహాయం

**ఆమనగల్లు, మహా:** ఆమనగల్లు మండలంఆకు తోటపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గౌరారం గ్రామానికి చెందిన కలకొండ లక్ష్మమ్మ జంగయ్య కుమార్తె వివాహానికి యువ నాయకులు న్యాలపట్ల నరేందర్ రెడ్డి హాజరై పదివేల రూపాయల నాగదును కానుకగా అందజేశారు.సామాజిక సేవే తమ లక్ష్యమని, ముఖ్యంగా పేద కుటుంబాల ఆడబిడ్డల పెళ్లిళ్లకు సహాయం చేయడం ద్వారా సమాజంలో మార్పు తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. అవసరమున్న ప్రతి ఒక్కరికి సాధ్యమైనంత సాయం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ



వివాహ వేడుకల్లో సుధాకర్ రెడ్డి, వెంకటాపురం శివ, వినోద్ రెడ్డి,విజయ్,చందర్, రాములు, యాదయ్యలు పాల్గొన్నారు.

# మణికొండ మున్సిపాలిటీలో గ్రంథాలయం భవన నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**గండిపేట,మహా:** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజల కల నెరవేరింది. గ్రంథాలయం సెస్సు రూపంలో వసూలు చేసిన ఐదు కోట్ల రూపాయల నిధులతో మణికొండలోనే అత్యాధునిక గ్రంథాలయం భవనాన్ని నిర్మించేందుకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మంజూరు చేశారు. ఈ మేరకు బుధవారం మంజూరు పత్రాన్ని కలెక్టర్‌కు పంపించేందుకు సిద్ధం చేసి, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కె.రామకృష్ణారెడ్డికి ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, మణికొండలో ఒక అద్భుతమైన గ్రంథాలయం భవనం నిర్మాణం కానుండటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రామకృష్ణారెడ్డి ఈ ప్రతిపాదనను తీసుకురావడం సంతోషకరమన్నారు. విద్యావంతులు,యువతకు ఎంతో ఉపయోగకరమన్నారు. ఫ్లోర్ లీడర్ కె .రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ, మణికొండ మున్సిపాలిటీలోని విద్యావంతులకు, యువతీ యువకులకు ఈ గ్రంథాలయం ఎంతో ఉపయోగమే కాకుండా ప్రస్తుత యాంత్రిక జీవనంలో యువత ఉద్యోగాల పేరుతో కంప్యూటర్లతో కుస్తీ పడుతూ అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. అందుకోసం గ్రంథాలయాలలో పలు పుస్తకాలను చదవటం ద్వారా మనసుకు ప్రశాంతత చేకూరడమే కాకుండా ఎంతో జ్ఞానాన్ని సంపాదించవచ్చు అన్నారు.ముఖ్యంగా సీనియర్ సిటిజన్స్, వృద్ధులు, మహిళలు కూడా దీనిని సద్వినియోగం చేసుకోవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గొడుగు శ్రవణ్ కుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అమెరికాపై తగ్గని మోజు!

అమెరికాలో ఏటా రికార్డు స్థాయిలో అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. ఈ పెరుగుదలకు ప్రధానంగా భారతదేశం నుంచి వెళ్లే విద్యార్థులు అధికమవుతుండడం కారణంగా నిలిచింది. తాజాగా ఓపెన్ డోర్స్ 2025 నివేదికలోని వివరాలు ఈ విషయాలను వెల్లడిస్తున్నాయి. యూఎస్‌లో దాదాపు ముగ్గురు అంతర్జాతీయ విద్యార్థుల్లో ఒకరు భారతీయులే ఉండడం గమనార్హం. 202425 విద్యా సంవత్సరంలో భారతీయ విద్యార్థుల నమోదు 3,63,019కు చేరుకుంది. ఇది అంతకుముందు ఏడాదితో పోలిస్తే 9.5 శాతం పెరుగుదలను సూచిస్తుంది. యూఎస్ వెళ్లే భారతీయ విద్యార్థులు ఢిల్లీ, ముంబై, బెంగళూరు వంటి మెట్రో నగరాలకే పరిమితం కావడం లేదు. ప్రాడిజీ ఫైనాన్స్ డేటా ప్రకారం ఇండోర్, భువనేశ్వర్, పంజాబ్, సూరత్, కోయంబత్తూర్, మైసూరు, నాగ్‌పూర్.. వంటి టైర్ 2, టైర్ 3 నగరాల నుంచి యూఎస్ వెళ్లే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఈ విద్యార్థులు తరచుగా ఉపాధ్యాయులు, చిన్న వ్యాపార యజమానులు, మిడ్ కెరియర్ నిపుణుల కుటుంబాల నుంచి ఎక్కువగా ఉన్నారు.

**STEM కోర్సులు**

202425లో యూఎస్ మొత్తంగా 11,77,766 అంతర్జాతీయ విద్యార్థులకు ఆతిథ్యం ఇచ్చింది. ఇది అంతకుముందు ఏడాది కంటే 4.5 శాతం ఎక్కువ. యూఎస్‌లోని ప్రతి 10 మంది భారతీయ విద్యార్థుల్లో దాదాపు 7 మంది సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్ (STEM) కోర్సుల్లో చేరుతున్నారు. 43.4% మంది భారతీయ విద్యార్థులు గణితం, కంప్యూటర్ సైన్స్‌లో చేరారు. 22.8% మంది ఇంజినీరింగ్ కోర్సులను ఎంచుకున్నారు.

## ఓపీటీ..

అమెరికా అందిస్తున్న ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ (OPT)కు ఆదరణ పెరుగుతోంది. యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ అంతర్జాతీయ గ్రాడ్యుయేట్లు దేశీయ శ్రామిక శక్తిలోకి ప్రవేశించడానికి ఓపీటీ ఎంతో తోడ్పడుతుంది. భారతీయ పోస్ట్ గ్రాడ్యుయేట్లు ముఖ్యంగా STEMలో H-1B వీసాలు లేదా ఇతర వర్గాలకు మారడానికి ముందు వృత్తిపరమైన అనుభవాన్ని పొందడానికి ఓపీటీని ఉపయోగించుకుంటున్నారు.

# ఇండియాలో గూగుల్ మీట్ డౌన్

Google Meet

ప్రపంచవ్యాప్తంగా వృత్తిపరమైన, వ్యక్తిగత కమ్యూనికేషన్‌కు కీలకంగా ఉన్న ఆన్‌లైన్ వీడియో కాలింగ్, మీటింగ్ ప్లాట్‌ఫామ్ గూగుల్ మీట్ సర్వీసుల్లో అంతరాయం ఏర్పడింది. బుధవారం భారతదేశంలో చాలా మంది వినియోగదారులు గూగుల్ మీట్ సేవలు సరిగా పని చేయడంలేదని తెలిపారు. దేశవ్యాప్తంగా రిమోట్ వర్క్, ఆన్‌లైన్ సమావేశాల్లో పాల్గొనే వినియోగదారులు ఈ అంతరాయం వల్ల సమస్యలు ఎదుర్కొన్నట్లు చెప్పారు. ఆన్‌లైన్ సేవల అవుటేజ్ మానిటరింగ్ ప్లాట్‌ఫామ్ డౌన్ డిటెక్టర్ ప్రకారం, మధ్యాహ్నం 12:29 గంటల వరకు భారతదేశంలో కనీసం 1,760 మంది వినియోగదారులు గూగుల్ మీట్‌తో సమస్యల ఎదుర్కొన్నట్లు చెప్పారు. చాలా మంది వినియోగదారులు వెబ్‌సైట్ ద్వారా ముఖ్యమైన సమావేశాల్లో జాయిన్ అవ్వలేకపోయామని ఆందోళన వ్యక్తం చేశారు.


**ఎర్రర్ ఇదే..**

ఆన్‌లైన్ కాల్స్‌లో చేరడానికి ప్రయత్నించిన వినియోగదారులకు స్క్రీన్‌పై ఒక ఎర్రర్ మెసేజ్ దర్శనమిచ్చింది. '502. దిస్ ఈస్ యాన్ ఎర్రర్. మీ రెక్వెస్ట్‌ను యాక్సెప్ట్ చేయడానికి దయచేసి 30 సెకన్లలో మళ్లీ ప్రయత్నించండి. మాకు తెలిసింది అంతే' అనే మెసేజ్ చూపించింది.

## నెటిజన్ల స్పందన

గూగుల్ మీట్ అంతరాయంపై నెజినట్లు ఎక్స్ ప్లాట్‌ఫామ్ వేదికగా స్పందించారు. 'పని చేయడానికి ఎంతో ఆశగా ఉన్న నాకు గూగుల్ మీట్ చుక్కలు చూపించింది' అని ఒక నెటిజన్ రాశారు. మరొక వినియోగదారు స్పందిస్తూ.. 'మా సంస్థలో గూగుల్ మీట్ అందరికీ డౌన్ అయింది' అని రాశారు. కొంతమంది యూజర్లు మాత్రం టీమ్ సభ్యుల మధ్య సమస్యలు వేర్వేరుగా ఉన్నాయని తెలిపారు. 'గూగుల్ మీట్? నాకు సరిగానే ఉంది. కానీ మా బృందంలో ఇతర సభ్యులు సమస్యలు ఎదుర్కొన్నట్లు చెప్పారు' అని రాసుకొచ్చారు.

# పన్ను కోతలతో ఆదాయ వృద్ధి కష్టమే




ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్ర సర్కారు తీసుకున్న పన్ను తగ్గింపు నిర్ణయాలు ఆదాయ వృద్ధిని అడ్డుకుంటాయని.. దీంతో ద్రవ్యపరమైన మద్దతుకు పెద్ద అవకాశాల్లేవని మూడిస్ రేటింగ్స్ అభిప్రాయం వ్యక్తం చేసింది. ''ఆదాయ వృద్ధిలో బలహీనత స్పష్టంగా కనిపిస్తోంది. ద్రవ్య స్థిరీకరణ పరంగా అవరోధాలు ఎదుర్కోవచ్చు. కొన్ని పన్ను తగ్గింపులను కూడా చూశాం. ఇది ఆదాయ వృద్ధికి మరింత అడ్డుగా మారొచ్చు. కనుక ద్రవ్యపరమైన మద్దతుకు అవకాశాలు తక్కువగానే ఉన్నాయి''అని మూడిస్ రేటింగ్స్ వైస్ ప్రెసిడెంట్ మార్టిన్ పెట్చ్ పేర్కొన్నారు. సెప్టెంబర్ చివరికి నికర పన్ను వసూళ్లు 12.29 లక్షల కోట్లుగా ఉన్నట్టు ప్రభుత్వ డేటా ఆధారంగా తెలుస్తోంది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఆదాయం రూ.12.65 లక్షల కోట్ల కంటే స్వల్పంగా తగ్గడం గమనార్హం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొత్తం మీద ప్రభుత్వం వేసుకున్న పన్ను వసూళ్ల అంచనాల్లో 43.3 శాతమే సెప్టెంబర్ చివరికి (ఆరు నెలల్లో) సమకూరింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఆదాయం అంచనాల్లో 49 శాతం మేర తొలి ఆరు నెలల్లో రావడం ఉంది. ఆదాయపన్ను మినహాయింపును కొత్త విధానంలో రూ.7 లక్షల నుంచి రూ.12 లక్షలకు పెంచుతూ కేంద్రం ప్రకటించడం తెలిసిందే. ఇక సెప్టెంబర్ 22 నుంచి జీఎస్‌టీ శ్లాబుల్లో తీసుకొచ్చిన మార్పులతో 375 ఉత్పత్తులపై పన్ను తగ్గింది. వాస్తవానికి ఈ రేటు తగ్గింపుతో వినియోగం పెరుగుతుందన్నది కేంద్రం అంచనా. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జీడీపీలో ద్రవ్యలోటు 4.4 శాతానికి పరిమితం చేయాలన్నది కేంద్రం లక్ష్యం. ద్రవ్యోల్బణం కనిష్ట స్థాయికి దిగిరావడం, వడ్డీ రేట్ల తగ్గింపుతో గృహాల కొనుగోలు శక్తి పెరుగుతుందని, ఇది వినియోగానికి మద్దతునిస్తుందని మార్టిన్ పెట్చ్ అన్నారు. దేశీ వినియోగానికి తోడు మౌలిక వసతుల అభివృద్ధికి చేసే వ్యయాలు భారత ఆర్థిక వృద్ధికి తోడ్పడతాయని.. అమెరికా టారిఫ్‌ల ప్రభావాన్ని సర్దుబాటు చేస్తాయని పేర్కొన్నారు. ఒకవేళ టారిఫ్‌లు ఇక ముందూ గరిష్ట స్థాయిలోనే కొనసాగితే, అది ఇకపై పెట్టుబడులను ప్రతికూలంగా మారొచ్చన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ 2025లో 7 శాతం, 2026లో 6.5 శాతం చొప్పున వృద్ధి చెందుతుందని గత వారం మూడిస్ అంచనాలు వ్యక్తం చేయడం తెలిసిందే.

# ఇదిగో యాప్.. యాడ్ చేశా.. ఖర్చు పెట్టుకోండి!





మనం ఖర్చు పెట్టుకోవడానికి ఇంట్లో పెద్దవారు కానీ, యజమానులు కానీ నగదు కాకుండా బ్లాంక్ చెక్‌లు ఇచ్చేవాళ్లు. ఆ తర్వాత క్రెడిట్ కార్డులు, డెబిట్ కార్డులు ఇస్తున్నారు. ఇప్పుడు 'ఇదిగో యాప్.. ఖర్చు పెట్టుకోండి' అని ఇచ్చే పరిస్థితి వచ్చింది. ఎన్‌పీసీఐ అనుబంధ సంస్థ అయిన ఎన్‌పీసీఐ భీమ్ సర్వీసెస్ లిమిటెడ్ (NBSL).. తన భీమ్ పేమెంట్స్ యాప్ లో 'యూపీఐ సర్కిల్ ఫుల్ డెలిగేషన్' ఫీచర్‌ను ప్రారంభించింది. దీంతో కుటుంబ సభ్యులు, మిత్రులు లేదా కావాల్సినవారిని సర్కిల్‌లోకి తీసుకుని మన అకౌంట్ నుంచి వాళ్లు డబ్బులు వాడుకునేలా చేయొచ్చు. నెలకు ఇంత అని రూ .15,000 వరకు ప్రీసెట్ చేస్తే ఇక వారు తమకు కావాల్సినప్పుడల్లా సలువుగా యూపీఐ చెల్లింపులు చేసుకోవచ్చు. ఇందుకు వారికి సొంత యూపీఐలింక్డ్ బ్యాంక్ ఖాతా కూడా అవసరం లేదు. ఇలా ఎన్నికాలం వాడుకోవచ్చు (1 నెల నుండి 5 సంవత్సరాల వరకు) అన్నది కూడా సెట్ చేయొచ్చు. ఎన్‌బీఎస్‌ఎల్ ఎండీ, సీఈవో లలిత నటరాజ్ మాట్లాడుతూ, ఈ ఫీచర్ సామాన్య కుటుంబాలు, చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేవారు తమ ఆర్థిక కార్యకలాపాలను సులభంగా నిర్వహించుకోవడానికి అనువుగా ఉంటుందని, డిజిటల్ చెల్లింపులను మరింత చేరువ చేస్తుందని పేర్కొన్నారు.

**యూపీఐ సర్కిల్‌ను ఎలా ఉపయోగించాలంటే..**

భీమ్ యాప్‌లోకి వెళ్లి యూపీఐ సర్కిల్ ఓపెన్ చేయండి. 'ఇన్వైట్ టు సర్కిల్'ను ఎంచుకుని కాంటాక్ట్‌ని యాడ్ చేయండి. వారి యూపీఐ ఐడీని ఎంటర్ చేయండి లేదా క్యూఆర్ స్కాన్ చేయండి. 'అప్రూవ్ ఎ మంత్లీ లిమిట్'ను ఎంచుకోండి రిలేషన్ షిప్ సెట్ చేసి గుర్తింపును (ఆధార్/ఇతర డాక్యుమెంట్ లు) వెరిఫై చేయండి ఖర్చు పరిమితి (రూ.15,000 వరకు), వ్యాలిడిటీ (1 నెల నుంచి 5 సంవత్సరాలు) సెట్ చేయండి. ఖాతాను ఎంచుకుని యూపీఐ పిన్‌తో ప్రమాణీకరించండి. ఇప్పుడు అవతలివారు అంగీకరించిన తర్వాత కొద్దిసేపటికి చెల్లింపులను ప్రారంభించవచ్చు.



## దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL



# ప్రతి విద్వేష ప్రసంగాన్నీ పట్టించుకోలేం: సుప్రీం

## ఇందుకోసం ప్రభుత్వాలు, హైకోర్టులు ఉన్నాయి: సుప్రీం కోర్టు



**న్యూఢిల్లీ:** దేశంలో జరిగే ప్రతి విద్వేషపూరిత ప్రసంగం కేసును పర్యవేక్షించడానికి, ఉత్తర్వులివ్వడానికి తాము సిద్ధంగా లేమని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. ఇందుకోసం చట్టపరమైన చర్యలు, పోలీస్‌స్టేషన్లు, హైకోర్టులు ఉన్నాయని తెలిపింది. ఒక వర్గాన్ని ఆర్థికంగా బహిష్కరించాలంటూ ఆన్‌లైన్ వేదికగా వస్తున్న విజ్ఞాపనలపై ఆందోళన వ్యక్తం చేస్తూ దాఖలైన పిటిషన్‌పై మంగళవారం జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాల ధర్మాసనం విచారణ చేపట్టింది. దేశంలో ఏదో ఒక మూల జరిగే ప్రతి చిన్న సంఘటనను తాము పరిశీలించలేమని తెలిపింది. ఇందుకోసం ఇప్పటికే ఇతర ప్రత్యామ్నాయాలు చాలానే ఉన్నాయంది. 'ఈ ఫిర్యాదుపై ముందుగా అధికారుల వద్దకు వెళ్లండి. వారు చర్యలు తీసుకోనివ్వండి. స్పందించని పక్షంలో సంబంధిత హైకోర్టుకు వెళ్లండి'అని పిటిషనర్‌కు సూచించింది. ప్రజా ప్రయోజన సంబంధమైన అంశం కాకుంటే హైకోర్టులు తగు రీతిలో స్పందిస్తాయని తెలిపింది. భాగల్పూర్ హింస, బిహార్‌లో ఎస్ఐఆర్‌కు సంబంధించి చేసిన విద్వేష వ్యాఖ్యలపై డిసెంబర్ 9వ తేదీన విచారణ చేపడతామని ధర్మాసనం పేర్కొంది.

**కస్టోడియల్ మరణాలను ఉపేక్షించం**

కస్టడీలో ఉన్న వారిని చిత్ర హింసలకు గురిచేయడం, వారి ప్రాణాలను హరించడం పోలీసు వ్యవస్థపై మాయని మచ్చ అని, ఇలాంటి చర్యలను జాతి సహించదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పోలీస్‌స్టేషన్లలో సీసీటీవీలు పనిచేయకపోవడంపై దాఖలైన సుమోటో కేసుపై విచారణ సందర్భంగా జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాల ధర్మాసనం పైవ్యాఖ్య చేసింది. వీటిని ఎవరూ సమర్థించడం లేదంటూ సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా పేర్కొనగా ..మరైతే ఇప్పటి వరకు తగు విధంగా అఫిడవిట్‌ను ఎందుకు దాఖలు చేయలేదని ప్రశ్నించింది. ఈ విషయాన్ని కేంద్రం చాలా తేలిగ్గా ఎందుకు తీసుకుంటోందని నిలదీయగా మూడు వారాల్లో అఫిడవిట్ వేస్తామని తుషార్ మెహతా బదులిచ్చారు. రాజస్థాన్‌లో 2025లో మొదటి 8 నెలల కాలంలో 11 కస్టడీ మరణాలు సంభవించడంపై ప్రచురితమైన కథనాన్ని సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకుని విచారణ జరుపుతుండటం తెల్సిందే. సీఐబీ, ఈడీ, ఎన్ఐఏలు సహా అన్ని పోలీస్ స్టేషన్లలో సీసీటీవీ కెమెరాలు, రికార్డింగ్ పరికరాలను ఏర్పాటు చేయాలని 2020లో జారీ చేసిన ఉత్తర్వులపై 11 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు మాత్రమే స్పందించాయని అమికస్ క్యూరీగా ఉన్న సీనియర్ న్యాయవాది సిద్ధార్థ దవే ధర్మాసనానికి వివరించారు. ఇందులో మధ్యప్రదేశ్ ప్రభుత్వం మాత్రమే సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకోవడంపై ధర్మాసనం సంతృప్తి వ్యక్తం చేసింది. అయితే, తదుపరి విచారణ జరిగే డిసెంబర్ 16 కల్లా కేంద్రం సహా అన్ని రాష్ట్రాలు అఫిడవిట్‌లు వేయాలని ఆదేశించింది. లేకుంటే కేంద్ర దర్యాప్తు విభాగాల చీఫ్‌లు సహా వివరణతో అందరూ స్వయంగా హాజరు కావాల్సి ఉంటుందని హెచ్చరించింది.

**వేధింపులపై ఎన్‌సీపీసీకి వెళ్లండి**

దేశవ్యాప్తంగా నడిచే ఇస్కాన్(ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణ కాన్సియస్‌నెస్) స్కూళ్లలో లైంగిక వేధింపులపై ఫిర్యాదులను నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ ఛైల్డ్ రైట్స్(ఎన్‌సీపీసీ) ముందుంచాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. పిటిషనర్లు పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్‌లలోని చిన్నారుల హక్కుల కమిషన్‌లనూ ఆశ్రయించవచ్చని తెలిపింది. వారు తగు రీతిలో చర్యలకు ఆదేశిస్తారని సూచించింది. ఇస్కాన్ విద్యాసంస్థల్లో లైంగిక వేధింపులు చోటుచేసుకుంటున్నాయంటూ రజనీశ్ కపూర్ తదితరులు వేసిన పిటిషన్లను కొట్టివేస్తూ మంగళవారం జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఆర్. మహదేవన్‌ల ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. ఇస్కాన్ సీనియర్ నాయకులు 200 మందికి పైగా చిన్నారులపై లైంగిక, భౌతిక, మానసిక వేధింపులకు పాల్పడినట్లు ఆధారాలున్నాయని పిటిషనర్లు తెలిపారు. వీటిపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు.



# భారీ అగ్నిప్రమాదం

హాంకాంగ్ లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. తాయ్ జిల్లాలోని నూతనంగా నిర్మిస్తున్న ఒక బహుళ అంతస్థుల భవన సముదాయంలో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో నలుగురు మృతిచెందగా మరో నలుగురు గాయపడ్డారు. మరి కొంతమంది మంటలలో చిక్కుకున్నట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న అగ్నిమాపక దళాలు వెంటనే అక్కడికి చేరుకొని మంటలను ఆర్పే యత్నం చేస్తున్నాయి. కాగా గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలించామని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. వారిలో ఇద్దరి పరిస్థితి ఆందోళన కరంగా ఉన్నట్లు సమాచారం. నిర్మాణంలో ఉన్న భవంతి కావడంతో వెలుపలి భాగంలో వెదురుబొంగులను అమర్చారు. మంటలు వాటికి అంటుకోవడంతో పెద్దఎత్తున అగ్నిజ్వాలలు ఎగిసిపడి దట్టమైన పొగ కమ్ముకుంది. మంటలు ఎగిసిపడుతున్న దృశ్యాలు భయానకంగా ఉన్నాయి.

తాయ్ పో నగరం హాంకాంగ్ ఉత్తర భాగంలో ఉంటుంది. హాంకాంగ్‌లో భవన నిర్మాణరంగంలో వెదురు బొంగుల వాడకం అనేది సర్వసాధారణం. వీటి వల్ల భద్రతా సమస్యలు ఏర్పడుతున్నాయని ప్రభుత్వానికి ఇది వరకే అక్కడి అధికారులు నివేదించినట్లు తెలుస్తోంది. దానిపై స్పందించిన అక్కడి ప్రభుత్వం నిర్మాణం రంగంలో వెదురుబొంగుల వాడకం దశలవారీగా తొలిగిస్తామని ఈ ఏడాది ప్రారంభంలో తెలిపినట్లు సమాచారం.

# కమ్రా టీ షర్టు వివాదం.. ఉతికి ఆరేసిన బీజేపీ, శివసేన



**న్యూఢిల్లీ:** హాస్యనటుడు కునాల్ కమ్రా మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)ను ఎగతాళి చేస్తున్నట్లు కనిపించే ఒక టీషర్టు ధరించి, ఆ ఫోటోను ఆయన తన సోషల్ మీడియాలో అకౌంట్‌లో పోస్ట్ చేశారు. దీనిని చూసిన బీజేపీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది అవమానకర, రెచ్చగొట్టే చర్యగా పేర్కొంటూ, కమ్రాపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. బీజేపీ సీనియర్ నేత, మహారాష్ట్ర మంత్రి చంద్రశేఖర్ బవాంకులే ఈ వివాదంపై స్పందిస్తూ, ఇలాంటి అభ్యంతరకరమైన పోస్ట్‌లను ఆన్‌లైన్‌లో పోస్ట్ చేసే వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. కమ్రా షేర్ చేసిన ఫొటోలో అతను ధరించిన టీషర్టుపై కుక్క బొమ్మతో పాటు, బీజేపీకి సిద్ధాంతపరమైన గురువైన ఆర్ఎస్ఎస్‌నుప్రస్తావించే కంటెంట్ ఉన్నట్లు ఆయన తెలిపారు. బీజేపీ మిత్రపక్షమైన శివసేన క్యాబినెట్ మంత్రి సంజయ్ షిర్సత్ కూడా కమ్రా చర్యను ఖండించారు. గతంలో కమ్రా.. ప్రధాని నరేంద్ర మోదీ, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండేలపై విమర్శలు చేశారని షిర్సత్ గుర్తు చేశారు. ఇప్పుడు అతను ఆర్ఎస్ఎస్‌పై దాడి చేయడానికి సాహసించాడని, బీజేపీ దీనికి తగిన విధంగా స్పందించాలని ఆయన కోరారు. గత మార్చిలో కమ్రా శివసేన నేత ఏక్‌నాథ్ షిండేపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసి, వివాదంలో చిక్కుకున్నారు. కమ్రా తన షోలో ఒక హిందీ సినిమా పాటను పాడుతూ, షిండేను ఎగతాళి చేశారు. దీంతో శివసేన సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ముంబైలోని ఖార్‌లోని హాబిటాట్ కామెడీ క్లబ్‌తో పాటు ఆ షో జరిగిన హోటల్‌ను ధ్వంసం చేశారు. కాగా తాజా వివాదంపై కమ్రా స్పందించారు. ఆర్ఎస్ఎస్ ప్రస్తావన ఉన్న ఆ ఫోటోను తాను కామెడీ క్లబ్‌పై క్లిక్ చేయలేదని సోషల్ మీడియా ద్వారా తెలియజేశారు.

# ఉగ్రవాదంపై జీరో టాలరెన్స్: అమిత్ షా



**న్యూఢిల్లీ:** ముంబైలో 26/11 దాడుల ఘటనకు 17 ఏళ్లు పూర్తయిన సందర్భంగా హోంమంత్రి అమిత్ షా నాటి ఘటనను గుర్తు చేసుకుంటూ, భారత్ అనుసరిస్తున్న 'జీరో టాలరెన్స్ పాలసీ'ని మరోమారు స్పష్టం చేశారు. 2008 నవంబర్ 26 రాత్రి 10 మంది ఉగ్రవాదులు సముద్ర మార్గం ద్వారా, ముంబై నగరంలోనికి ప్రవేశించారు. ఆ తరువాత 60 గంటల పాటు వరుస దాడులకు పాల్పడ్డారు. ఈ అమానుష ఘటనలో మొత్తం 166 మంది మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. ముంబైలోని తాజ్, ఒబెరాయ్ హోటల్స్, ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్, నారిమన్ హౌస్‌లోని యూదు కేంద్రం, కామా హాస్పిటల్, మెట్రో సినిమా, లియోపోల్డ్ కేఫ్‌లను లక్ష్యంగా చేసుకుని ముష్కరులు దాడులకు పాల్పడ్డారు. హోంమంత్రి అమిత్ షా తన 'ఎక్స్' పోస్ట్‌లో '2008లో ఇదే రోజున, ఉగ్రవాదులు ముంబైపై దాడి చేసి, దారుణమైన, అమానుషమైన చర్యలకు పాల్పడ్డారు' అని పేర్కొన్నారు. ఈ దాడులను ధైర్యంగా ఎదుర్కొంటూ, తమ ప్రాణాలను త్యాగం చేసిన సైనికులకు, ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి అమిత్ షా నివాళులు అర్పించారు. ఉగ్రవాదంపై భారతదేశ స్పష్టమైన వైఖరిని అమిత్ షా పునరుద్ఘాటించారు. ఉగ్రవాదం ఒక దేశానికే కాదు, మొత్తం మానవాళికే శాపం అని అమిత్‌షా పేర్కొన్నారు. ఉగ్రవాదంపై మోదీ ప్రభుత్వ జీరో టాలరెన్స్ విధానం స్పష్టంగా ఉందని, దీనిని ప్రపంచమంతా అభినందిస్తోందని, భారతదేశ ఉగ్రవాద వ్యతిరేక ప్రచారాలకు విస్తృత మద్దతు అందుతోందని హోంమంత్రి పేర్కొన్నారు. కాగా ఈ దాడుల తర్వాత, ఒకరు తప్ప మిగిలిన ఉగ్రవాదులందరూ భద్రతా దళాల ఎన్‌కౌంటర్‌లో హతమయ్యారు. సజీవంగా పట్టుబడిన అజ్మల్ కసబ్‌కు 2010లో మరణశిక్ష విధించారు. రెండేళ్ల తర్వాత పూణే జైలులో కసబ్‌కు ఉరితీశారు.

# మహిళల భద్రత కోసం ముందుకు వచ్చిన సమంత



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు ఇటీవల సినిమాలు తగ్గించి, హెల్త్, వెల్‌నెస్, వ్యక్తిగత శ్రేయస్సుపై ఎక్కువ శ్రద్ధ పెడుతుంది. అయితే సోషల్ సమస్యలపై స్పందించడంలో ఆమె ఎప్పుడూ ముందుంటారు. అయితే ఆన్‌లైన్ వేధింపులకి వ్యతిరేఖంగా సమంత ఐక్యరాజ్య సమితితో కలిసి పని చేయనున్నారు. తాజాగా మహిళలపై జరుగుతున్న ఆన్లైన్ వేధింపులను అరికట్టేందుకు సమంత మరోసారి సోషల్ స్పేస్‌లో బలమైన సందేశం ఇచ్చింది. యూఎన్ విమెన్ ఇండియా నిర్వహిస్తున్న NO Excuse క్యాంపెయిన్‌కు సమంత అంబాసడర్‌గా చేరారు. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు జరిగే ఈ 16 రోజుల కార్యక్రమం లక్ష్యం మహిళలపై హింసను నిర్మూలించడం, ముఖ్యంగా ఆన్లైన్‌లో పెరుగుతున్న వేధింపులను అరికట్టడం. ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొనడం అవసరమని, అందరూ తనతో చేరాలని కోరుతూ సమంత ఒక శక్తివంతమైన అవేర్‌నెస్ వీడియోను షేర్ చేశారు.

ఆ వీడియోలో సమంత మాట్లాడుతూ ..హింస అంటే మనం వీధుల్లో, ఇళ్లలో, వర్క్ ప్లేస్‌లో జరుగుతుందని అనుకుంటాం. కానీ ఇప్పుడు ఇది ఆన్లైన్‌లో విపరీతంగా పెరిగింది. ముగ్గురిలో ఒక మహిళ ఏదో ఒక రకమైన డిజిటల్ హింసను ఎదుర్కొంటోంది. ట్రోలింగ్ , వెంబడించడం, డీప్ ఫేక్‌లు, టాక్సిక్ కామెంట్స్... ఇవన్నీ ఒక కామెంట్‌తో మొదలై ఒకరి జీవితాన్ని నాశనం చేసే స్థాయికి చేరుతాయి. చాలా మంది మహిళలు కెరీర్‌ను, కాన్ఫిడెన్స్‌ను కోల్పోయారు. ఆన్లైన్ అబ్యూస్‌ను జోక్‌గా చూడడం ఆపాలి. అప్పుడు మాత్రమే ఇంటర్నెట్ మహిళలకు సేఫ్‌గా మారుతుంది" అని స్పష్టం చేశారు.
సమంత ఈసారి వ్యక్తిగత అనుభవాలను కూడా సూచించిందని అభిమానులు భావిస్తున్నారు. ఎందుకంటే గతంలో ఆమెపై వచ్చిన నెగిటివ్ కామెంట్స్, ఫేక్ న్యూస్, ఆన్లైన్ ట్రోలింగ్ ఆమె వ్యక్తిగత జీవితానికే కాదు తన ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపిన సంగతి తెలిసిందే. సమాజంలో నిజమైన మార్పు రావాలంటే ఇలాంటి ప్రజాదరణ ఉన్న స్టార్‌లు ముందుకు రావడం చాలా అవసరం. ఈ క్యాంపెయిన్‌తో సమంత మరోసారి ప్రతిభావంతమైన నటి మాత్రమే కాకుండా బాధ్యతాయుతమైన పౌరురాలిగా నిలిచారు.



## తొలి పాట రిలీజ్

నటుడు శ్రీకాంత్ కొడుకు రోషన్.. బాలనటుడిగా కాస్త పరిచయమే. 'రుద్రమదేవి' మూవీలో అలా నటించాడు. కాస్త పెద్దోడు అయిన తర్వాత 'నిర్మల కాన్వెంట్' చిత్రంతో హీరో అయ్యాడు. 2021లో 'పెళ్లి సందడి' అనే సినిమా చేశాడు. దీనితోనే శ్రీలీల.. హీరోయిన్‌గా టాలీవుడ్‌కి పరిచయమైంది. ఈ మూవీ తర్వాత శ్రీలీల వరస ప్రాజెక్టులు చేస్తూ స్టార్ అయిపోయింది. రోషన్ మాత్రం మరో మూవీ చేయలేకపోయాడు. ఇన్నాళ్లకు ఓ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అయ్యాడు. అదే 'ఛాంపియన్'. డిసెంబరు 25న థియేటర్లలోకి రానున్న ఈ సినిమాని పీరియాడిక్ బ్యాక్ డ్రాప్ స్టోరీతో తీస్తున్నారు. ప్రదీప్ అద్వైతం దర్శకుడు కాగా మలయాళ బ్యూటీ అనస్వర రాజన్ హీరోయిన్. ఈమెకు ఇదే తొలి తెలుగు మూవీ. విడుదలకు మరో నెల ఉన్న నేపథ్యంలో ప్రమోషన్స్ మొదలుపెట్టారు. తొలి పాటని రిలీజ్ చేశారు. 'గిర గిర గింగిరిగిరే' అంటూ సాగే రామ్ మిర్యాల పాడిన ఈ మెలోడీ సాంగ్ వినసొంపుగానే ఉంది.

## భీమవరం బల్మా

'జాతి రత్నాలు, మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' వంటి సినిమాలతో ప్రేక్షకులకు తనదైన శైలిలో వినోదం పంచిన నవీన్ పొలిశెట్టి హీరోగా నటిస్తున్న తాజా కామెడీ ఎంటర్‌టైనర్ 'అనగనగా ఒక రాజు'. ఈ చిత్రంలో మీనాక్షీ చౌదరి హీరోయిన్‌గా నటిస్తున్నారు. మారి దర్శకత్వంలో శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్‌పై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ సినిమా సంక్రాంతి సందర్భంగా 2026 జనవరి 14న విడుదల కానుంది. మిక్కీ జె. మేయర్ సంగీతం అందించిన ఈ చిత్రం నుంచి 'భీమవరం బల్మా...' అంటూ సాగే పాటని ఈ నెల 27న విడుదల చేయనున్నారు. "ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోన్న చిత్రం 'అనగనగా ఒక రాజు'. నవీన్ పొలిశెట్టి నుంచి ప్రేక్షకులు ఆశించే వినోదంతో ఈ సినిమాని తెరకెక్కిస్తున్నారు మారి. మిక్కీ జె. మేయర్ చక్కని సంగీతం అందించారు. ఈ మూవీలోని 'భీమవరం బల్మా...' అంటూ సాగే పాట విడుదల వేడుకని భీమవరంలోని ఎస్‌కేఆర్‌కే ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం సాయంత్రం నిర్వహిస్తున్నాం" అని యూనిట్ తెలిపింది.



## అమ్మను కారులో ఎక్కించుకోలేదు! అవమానించారు..

చిత్రపరిశ్రమలో కష్టపడి పైకొచ్చిన వారు చాలామంది. హీరోయిన్ మృణాల్ ఠాకూర్ కూడా ఈ కోవకు చెందిన వారే! ఈ విషయాన్ని ఇటీవల ఆమె ఒక ఇంటర్వ్యూలో స్వయంగా పేర్కొన్నారు. మరాఠీ, హిందీ చిత్రాల్లో నటిస్తూ ఆ తరువాత సీతారామమ్ చిత్రంతో టాలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ ఇక్కడ తొలి చిత్రంతోనే మంచి విజయాన్ని అందుకున్నారు. అలా తెలుగులో వరుస అవకాశాలను అందుకున్నారు. ప్రస్తుతం రెండు తెలుగు సినిమాలతో పాటు నాలుగు హిందీ చిత్రాలతో బిజీగా ఉన్నారు. ఇటీవలే ఈ భామ బెంజ్ కారు కొన్నారట. దీని గురించి మృణాల్‌ఠాకూర్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తాను చాలా మధ్య తరగతి కుటుంబానికి చెందిన అమ్మాయిని అని చెప్పారు. చిన్నతనంలో తల్లితో కలిసి బంధువుల వేడుకకు వెళ్లానని.. అక్కడ తమ బంధువులు కారులో వెళుతూ తన తల్లిని ఎక్కించుకోకుండా చాలా అవమానించారని పేర్కొన్నారు. అప్పుడే తాను ఒక కారు కొనాలని నిర్ణయించుకున్నానని, అది ఇప్పటికి నెరవేరిందని చెప్పారు. ఇప్పుడు తమ బంధువుల్లో బెంజ్ కారు ఉన్నది తమకు మాత్రమేనని మృణాల్ పేర్కొన్నారు.





## సస్పెన్స్ థ్రిల్లర్ మిస్టీరియస్

రోహిత్, మేఘన రాజ్‌పుత్ జంటగా నటిస్తున్న చిత్రం 'మిస్టీరియస్'. మహి కోమటిరెడ్డి దర్శకుడు. జయ్ వల్లందాస్ నిర్మాత. సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్న ఈ సినిమా డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. దర్శకుడు చిత్ర విశేషాలు తెలియజేస్తూ ..వినూత్న కథాంశంతో తెరకెక్కించిన చిత్రమిదని, ఓ రహస్యాన్ని ఛేదించే క్రమంలో ఎదురయ్యే సంఘటనలు ఉత్కంఠను పంచుతాయని అన్నారు. అభిద్ భూషణ్, రియా కపూర్, బాలరాజ్ వాడి, శ్రీనివాస్ భోగిరెడ్డి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి పాటలు, సంగీతం: ఎమ్ఎల్ రాజా, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: మహి కోమటి రెడ్డి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com